# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

బుధవారం 10, డిసెంబర్ 2025 16 పేజీలు




సవాలు విసురుతున్న వ్యాపారులు

అసలు బాధ్యత ఎవరిది...?

ప్రజల సొమ్ము ఎవరి పాలు...?

సిటీ ఉంది స్మార్ట్ లేదు - 4

# కట్ చేస్తాం.. క్యా కరేగా?



**కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:** స్మార్ట్ సిటీ పథకంలో భాగంగా కోట్లాది రూపాయలతో అంగరంగ వైభవంగా నగరాన్ని ఒకవైపు ముస్తాబు చేస్తుంటే, మరోవైపు నగరపాలక సంస్థకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అయితే ఇబ్బందులను అధిగమించి పనిచేయాల్సిన పలు శాఖలు తప్పు మాదంటే, మాది కాదని ఒకరిపై ఒకరు నిందలు వేసుకోవడంలో కాలం వెలదీస్తున్నట్లు సమాచారం. సాక్షాత్తు సంబంధిత శాఖల ఉన్నతాధికారుల మధ్యనే సమన్వయం కొరవడితే ఎదురయ్యే ఇబ్బందులను ఎవరు తీరుస్తారని సదరు శాఖలో పనిచేసే మిగతా ఉద్యోగులు మాటల సందర్భంలో మాట్లాడుకోవడం గమనార్హం.. ఏమా కథ, ఏమా కహాని అనే విషయంపై వార్త ప్రత్యేక కథనం...

### అసలు ఏం జరుగుతుంది...!

స్మార్ట్ సిటీ పనుల్లో భాగంగా పాదచారులకు ఇబ్బందులు కలగకూడదు అనే సదుద్దేశంతో ఫుట్ పాత్ లకు ఏర్పాటు చేసిన రైలింగ్ ను కొన్నిచోట్ల వ్యాపారం నిర్వహిస్తున్న వ్యక్తులు వారికి అడ్డువస్తున్నాయని తొలగించేస్తున్నారు. కనీసం ఆ రైలింగ్ ను తొలగించేందుకు ఎవరైనా అధికారుల వద్ద అనుమతి తీసుకున్నారా లేక ప్రజల సొమ్మే కదా అని తమ ఇష్టానుసారంగా తొలగిస్తున్నారా అనేది అర్థం కాని ప్రశ్న...

2 లో..





2 లో..

# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు....!!

**రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని....**

**పంచాయతీ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమిషనర్**

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త

పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు.పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీ లతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, సాధారణ ఎన్నికల పరిశీలకులు జి. రమేష్, వ్యయ పరిశీలకులు ఏం. మనోహర్ మరియు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న గ్రామ పంచాయతీలకు మొదటి విడత





# అవినీతి రహిత సమాజమే లక్ష్యం

**కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త

అవినీతి రహిత సమాజం అందరి లక్ష్యమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. అంతర్జాతీయ అవినీతి నిరోధక దినోత్సవం పురస్కరించుకొని అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన పోస్టర్ ఆవిష్కరణ, ప్రతిజ్ఞ కార్యక్రమంలో కలెక్టర్ మంగళవారం పాల్గొన్నారు.అవినీతి వ్యతిరేక దినోత్సవ పోస్టర్ను ఆవిష్కరించారు. అవినీతిని నిరోధిస్తామని అధికారులు, ఉద్యోగులు కలెక్టర్ తో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అవినీతి నిర్మూలనలో విద్యార్థి, యువత పాత్ర చాలా కీలకమన్నారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు లంచం అడిగితే 1064 టోల్ ఫ్రీ నంబర్ కు సమాచారం అందించాలని తెలిపారు. ప్రభుత్వ అధికారులు, సిబ్బంది తమ కర్తవ్యాన్ని బాధ్యతాయుతంగా నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఏసీబీ డి.ఎస్.పి విజయ్ కుమార్, ఇన్స్ స్పెక్టర్ కృష్ణ కుమార్, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, ఏసీబీ సిబ్బంది పాల్గొన్నారు.

## కట్ చేస్తాం క్యా కరేగా...?

(మొదటి పేజీ తరువాయి..)

అయితే రోజు మొత్తం కష్టపడుతున్నాం, నగరం మొత్తాన్ని తిరుగుతున్నాం అంటూ చెబుతుంటారు. మరి తొలగించిన రైలింగ్ ఎవరైనా అనుమతితో తొలగించారా లేక అనుమతి లేకుండా తొలగించారా అని సామాన్యులు చర్చించుకుంటున్నారు...

**కొరవడిన సమన్వయం:**

ఇదే విషయమై ఇంజనీరింగ్ అధికారులను అడిగితే ఎంక్రోచ్మెంట్ కిందికి వస్తుంది కాబట్టి టౌన్ ప్లానింగ్ అధికారులు చూసుకోవాలని చెబుతుండగా ఎంక్రోచ్మెంట్ అసలు జరగలేదు కాబట్టి ఇంజనీరింగ్ అధికారులు చూసుకోవాలని టౌన్ ప్లానింగ్ అధికారులు మాట్లాడుతున్నారు...పిల్లి పిల్లి తగువు తీర్చి ఎలుక పారిపోయినట్టు వారు వారు నిందలు వేసుకుంటూ ప్రజల సొమ్ము గంగపాలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఆ రెండు శాఖలు సమన్వయంతో ముందుకు కదిలి నగరంలో జరుగుతున్నటువంటి ఎంక్రోచ్మెంట్ పూర్తి స్థాయిలో అరికట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

**మారని తీరు:**

మున్సిపాలిటీ అంటేనే అదో రకం ప్రపంచం అని ప్రజలు అనుకోవడంలో తప్పులేదేమో.. ఫిర్యాదులు చేయడానికి వెళ్తే, ఎక్కడికి వెళ్లాలో తెలియదు. ఎవరు పట్టించుకుంటారో తెలియదు. ఇక్కడ నుండి అక్కడికి, అక్కడి నుండి ఇక్కడికి తిప్పి, తిప్పి ప్రజలకు విసుగు తెప్పించే పని మీదే మున్సిపల్ ఉద్యోగులు ఉన్నారేమో అనిపిస్తుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఒక విషయం కనుక్కోవడానికి వెళితే పై అంతస్తుకి వెళ్ళండి, కిందకి వెళ్ళండి, ఇది మా సెక్షన్ కాదు, ఇది మా డిపార్ట్మెంట్ కాదు, ఇది మేము చూడమండి లాంటి మాటలు చెబుతూ కాలం వెళ్లదీస్తునట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**ఇకనైనా మారేనా...!**

ఫుట్ పాత్ ఆక్రమణలు అయితేనేమి, రైలింగ్ తొలగించడం అయితే నేమి ప్రజలు పన్నుల రూపంలో చెల్లించిన సొమ్మునే వాడుతున్నారు కదా... ఇక్కడి ప్రజల సొమ్ము తీసుకుంటూ, జీతాలు వాటి నుండే తీసుకుంటూ, కనీసం న్యాయం చేయాలని అనుకుంటున్నారా మున్సిపల్అధికారులు అనేది కోటి రూపాయల ప్రశ్నలాగే మిగిలిపోయిందనే చెప్పుకోవచ్చు. మరి విచిత్రం ఏంటంటే నగరంలో ఆక్రమణలు ఉన్నాయా అంటూ ఫిర్యాదు చేసిన వ్యక్తులనే తిరిగి ప్రశ్నించడం, మున్సిపల్ అధికారులకు తప్ప ప్రపంచంలో వేరే వారికి లేనటువంటి అద్భుతమైన ఆలోచనా విధానానికి సూచనగా నిలుస్తోంది. ఎలాంటి ఒత్తిడిలకు లోనుకాకుండా, తమ పని తాము చేసుకునే విధంగా మున్సిపల్ అధికారులను స్వేచ్ఛగా వదిలేస్తే, నగరం సర్వాంగ సుందరంగా ఎలాంటి ఆక్రమణలు లేకుండా ప్రశాంతంగా ఉంటుందేమో కదా అనే అభిప్రాయాలు సైతం వ్యక్తం అవుతున్నాయి. ప్రజల సొమ్ము వృదకాకుండా కాకుండా కాపాడడానికి ఇప్పటికైనా నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సామాన్య జనం కోరుతున్నారు....



## మొదటి విడత ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

**జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**

**700 మంది పోలీస్ లతో పటిష్ట బందోబస్తు**

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

జిల్లాలో పటిష్టమైన ప్రణాళికతో ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా మొదటి విడత ఎన్నికలు నిర్వహించేందుకు పోలీస్ శాఖ పరంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. ఎన్నికల విధుల్లో భాగంగా పోలీస్ అధికారులు, సిబ్బందితో జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ ఎన్నికల విధులకు సంబంధించి విధులపై మంగళవారం దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ జిల్లాలో పటిష్టమైన ప్రణాళికతో ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా మొదటి విడత ఎన్నికలు నిర్వహించేందుకు పోలీస్ శాఖ పరంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. శాంతి యుత వాతవారణంలో మొదటి విడత ఎన్నికలు నిర్వహించడానికి రూట్ మొబైల్స్ 25 , జోనల్ టీమ్స్ ఇన్స్పెక్టర్ స్థాయి అధికారితో 07, క్విక్ రియాక్షన్ టీమ్స్ 05 , స్ట్రయికింగ్ ఫోర్స్ 02 ఏర్పాటు చేసి మొత్తంగా 700 మంది పోలీస్ సిబ్బందిని విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది పోలింగ్ కేంద్రాన్ని పోలింగ్ సమయంలో, కౌంటింగ్ సమయంలో ఎట్టి పరిస్థితులలోనూ వదిలి వెళ్లవద్దని, రూట్ మొబైల్ అధికారులు తరచు తనకు కేటాయించిన రూట్లలలో పెట్రోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద, రూట్ లలో పోలింగ్ ప్రశాంత వాతావరణానికి భంగం కలిగే ఏ చిన్న సంఘటన ఎదురైన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలన్నారు. ఎన్నికల విధులలో ఉన్న సిబ్బంది ఓటు హక్కును వినియోగించుకోవడానికి వచ్చిన వారితో మర్యాదపూర్వకంగా ఉండాలని, అనవసర విషయాలు చర్చించవద్దన్నారు. ఓటర్లు ఎవ్వరూ కూడా సెల్ ఫోన్ లు, మందుగుండు సామాగ్రి, ఇంక్ బాటిల్స్, వాటర్ బాటిల్స్, పోలింగ్ బూతులోనికి తీసుకువెళ్లారాదని , సెల్ఫీలు దిగడం నిషేదం అన్నారు. జిల్లా ప్రజలు ఎన్నికలు నియమావళి పాటిస్తూ స్వేచ్ఛాయుత వాతావరణం లో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పి కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన, ఎన్నికల నియమావళి ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ లు, ఎస్.ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.


## పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు....!

(మొదటి పేజీ తరువాయి..)

గ్రామపంచాయితీ ఎన్నికలను ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పూర్తి అధికారులు సమన్వయంతో విజయవంతం గా పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారులను ఆదేశించారు. ఎన్నికల నిర్వహణ ఏర్పాట్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ కొరకు పటిష్ట చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల సామాగ్రి పంపిణీలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షి ంచాలని అన్నారు. ఎన్నికలను పారదర్శకంగా, ప్రశాంతంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియను పకడ్బందీగా పూర్తిచేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి, రెండు వందల మీటర్ల పరిధిలో అనధికార వ్యక్తులు ఉండకుండా చూడాలన్నారు. సర్పంచ్, ఉపసర్పంచ్ ఎన్నికలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా పూర్తిచేయాలన్నారు. అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎన్నికల ఏర్పాట్ల సంసిద్ధత గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి రఘువరన్, జిల్లా నోడల్ అధికారులు బి. నరేష్, పి. నరేష్, భాస్కర్, ఏం. శ్రీనివాస్, రాజ్ కుమార్, మదన్మోహన్, రేవంత్, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు....!!

(మొదటి పేజీ తరువాయి..)




మొదటి విడత గ్రామపంచాయితీ ఎన్నికలను ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పూర్తి అధికారులు సమన్వయంతో విజయవంతం గా పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారులను ఆదేశించారు. ఎన్నికల నిర్వహణ ఏర్పాట్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ కొరకు పటిష్ట చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల సామాగ్రి పంపిణీలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షి ంచాలని అన్నారు. ఎన్నికలను పారదర్శకంగా, ప్రశాంతంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియను పకడ్బందీగా పూర్తిచేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి, రెండు వందల మీటర్ల పరిధిలో అనధికార వ్యక్తులు ఉండకుండా చూడాలన్నారు. సర్పంచ్, ఉపసర్పంచ్ ఎన్నికలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా పూర్తిచేయాలన్నారు. అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎన్నికల ఏర్పాట్ల సంసిద్ధత గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి రఘువరన్, జిల్లా నోడల్ అధికారులు బి. నరేష్, పి. నరేష్, భాస్కర్, ఏం. శ్రీనివాస్, రాజ్ కుమార్, మదన్మోహన్, రేవంత్, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## తొలి విడతకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

**ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి : ఎస్పీ రోహిత్ రాజు వెల్లడి**

కొత్తగూడెం క్రైమ్, డిసెంబర్ 9 ప్రభాతవార్త:

జిల్లాలో తొలి విడతలో జరగబోయే పంచాయితీ ఎన్నికలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటనను విడుదల చేశారు. మొత్తం 320 పోలింగ్ స్థానాలలోని 1510 పోలింగ్ కేంద్రాలలో పోలీస్ శాఖ తరపున పూర్తిస్థాయి బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. సుమారుగా 1700 మంది పోలీసులతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా చర్యలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. 1510 పోలింగ్ కేంద్రాలలో సాధారణ పోలింగ్ కేంద్రాలు723, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు157, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు24, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు16, మావోయిస్టు ప్రభావిత పోలింగ్ కేంద్రాలు590 లను గుర్తించినట్లు తెలిపారు. ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు పోలీస్ అధికారులు, సిబ్బంది ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని ఆదేశాలు జారీ చేశారు.

## పోక్సో కేసులో వ్యక్తికి 20 సంవత్సరముల జైలు శిక్ష

కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త:

పోక్సో కేసులో వ్యక్తికి 20 సంవత్సరములు కఠిన కారాగార శిక్షతో పాటు 15 వేల రూపాయలు జరిమానా విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి (ఫుల్ అడిషనల్ చార్జ్ ఫోక్సో స్పెషల్ జడ్జ్.)ఎస్. సరిత మంగళవారం తీర్పు చెప్పారు. వివరాలు ఇలాఉన్నాయి... టేకులపల్లి మండలం, శంభుని గూడెంకు చెందిన యువతి తన ఫిర్యాదులో తన మైనర్ అమ్మాయిని అదే గ్రామానికి చెందిన కుంపటి ప్రవీణ్ కుమార్ 2022/10/23 వ తేదీన తీసుకొని వెళ్లి అఘాయిత్యం చేయగా అట్టి విషయం పైన టేకులపల్లి పోలీస్ వారికి 2022/10/28 న ఫిర్యాదు చేసారు. అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ కేసు నమోదు చేసుకోగ, అప్పటి సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ ఎస్. వి. రమణ మూర్తి దర్యాప్తు చేసి అనంతరం కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో 14 మంది సాక్షులను విచారించారు. కుంపటి ప్రవీణ్ కుమార్ పై నేరం రుజువు కాగా, భారత శిక్షాస్మృతి 376 ప్రకారము, ఫోక్సో చ్నట్ట లోని సెక్షన్లు 5 రెడ్విత్ 6 ప్రకారం, ఇరువది సంవత్సరములు కఠిన కారగార శిక్ష, రూ .15,000 రూపాయల జరిమానా , జరిమానా చెల్లించనీ యెడల మరో ఆరు నెలల సాధారణ కారాగార శిక్ష విధిస్తూ తీర్పు, బాధితురాలికి ఐదు లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని తీర్పులో పేర్కొన్నారు. ప్రాసిక్యూషన్ ను స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెలగల నాగిరెడ్డి నిర్వహించారు. కోర్టు నోడల్ ఆఫీసర్ ఎస్సై డి. రాఘవయ్య ,లైజాన్ ఆఫీసర్ ఎస్. వీరభద్రం (కోర్టు డ్యూటీ ఆఫీసర్) పి.సీ. ఎల్.వీరాలాల్ లు సహకరించారు.

# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

### రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ.రాణి కుముదిని జిల్లా కలెక్టర్ లతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఎన్నికల పరిశీలకులు అనుగు నరసింహారెడ్డి, డిసిపి రాంరెడ్డి లతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిరాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూలి రాష్ట్రంలో ఉన్న గ్రామ పంచాయతీలకు మొదటి విడత గ్రామపంచాయితీ ఎన్నికలను ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారులను ఆదేశించారు. ఎన్నికల నిర్వహణ ఏర్పాట్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ కొరకు పటిష్ట చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల సామాగ్రి



పంపిణీలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షించాలని అన్నారు. ఎన్నికలను పారదర్శకంగా, ప్రశాంతంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియను పకడ్బందీగా పూర్తిచేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి, రెండు వందల మీటర్ల పరిధిలో అనధికార వ్యక్తులు ఉండకుండా చూడాలన్నారు. సర్పంచ్, ఉపసర్పంచ్ ఎన్నికలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా పూర్తిచేయాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నరేందర్, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలను పెంచాలి

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వి.వాణిశ్రీ

### ఆశా నోడల్ సూపర్ వైజర్లతో నెలవారి సమీక్ష

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ఆసుపత్రి ప్రసవాలను పెంచాల్సిన అవసరం ఉందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వి.వాణిశ్రీ తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో ఆశా నోడల్ సూపర్వైజర్ల నెల వారీ సమీక్షా సమావేశాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఫుల్ టర్మ్ గర్భిణీని తప్పనిసరిగా ట్రాక్ చేయాలని సూచించారు. ప్రతి గర్భిణితో కలిసి ప్రసవ ప్రణాళిక రూపొందించి, ప్రభుత్వ ఆసుపత్రుకలెన జీజీహెచ్ రామగుండం, డిహెచ్ పెద్దపల్లి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లు సుల్తానాబాద్, మంథని లలోనే ప్రసవం జరిగేలా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రత్యేక శిక్షణ పొందిన స్టాఫ్ నర్సులు, గైనకాలజీ నిపుణులు, పిల్లల వైద్య నిపుణులు అందుబాటులో ఉన్నారని ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు తగ్గిపోతే సహించేది లేదని స్పష్టం చేశారు. క్షయవ్యాధి లక్షణాలు (జ్వరం, బరువు తగ్గడం, మందులకు లొంగని దగ్గు) ఉన్నవారిని తెమడ పరీక్ష మరియు అవసరమైన ఎక్స్ రే స్క్రీనింగ్ చేయించాల్సిందిగా ఆదేశించారు. ఆంటీ మైక్రోబియల్ నిరోధకత నివారణకై చేతులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అవసరం లేని యాంటీబయోటిక్స్ వాడరాదని సూచించారు. డాక్టర్లు సూచించినట్లు మందులను పూర్తి డోసుగా తీసుకోవాలని ప్రజలకు తెలిపాలన్నారు. త్వరలో ప్రారంభమయ్యే లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపయిన్ లో లెప్రసీ కేసులను గుర్తించడానికి చర్యలు తీసుకుని, ప్రజల్లో లెప్రసీ లక్షణాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. 30 ఏళ్లు పైబడిన వారందరికీ ఎన్ సి డి స్క్రీనింగ్ నిర్వహించి, వారి వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. అధిక రక్తపోటు, మధుమేహం నిర్ధారణ అయిన వారికి డాక్టర్లు సూచించిన మందులు అందించాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఆర్.రాజమోళి, డాక్టర్ బి.శ్రీరాములు, డాక్టర్ కెవి.సుధాకర్ రెడ్డి, వైద్య అధికారి డాక్టర్ లక్ష్మీ భవాని, ఆశా నోడల్ ఆఫీసర్ సిహెచ్ఓ దయామని, ఆశా నోడల్ సూపర్వైజర్లు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పెట్టుబడులకు విస్తృత అవకాశాలు

తెలంగాణ సమ్మిట్ లో మక్కాన్సింగ్

గోదావరిఖని ,ప్రభాతవార్త:



తెలంగాణ రైజింగ్ అన్‌స్టాపబుల్ - గ్లోబల్ సమ్మిట్ 2025 లో రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మంగళవారం ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ తన సతీమణి మనాలి ఠాకూర్‌తో కలిసి పాల్గొన్నారు. రాష్ట్ర పురోగతి, పెట్టుబడుల విస్తరణ, టెక్నాలజీ అనుసంధానం వంటి అంశాలపై సమ్మిట్‌లో ప్రపంచవ్యాప్త నిపుణులు, పారిశ్రామికవేత్తలు, ఇన్వెస్టర్లతో చర్చలు సాగాయి. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ రామగుండం-గోదావరిఖని ప్రాంతం పరిశ్రమల పెరుగుదలకు అనువైన మౌలిక వసతులు, నైపుణ్యం గల మనుష్య వనరులు, విద్యుత్-రవాణా సదుపాయాలు, ఫ్యాక్టరీ స్థాపనకు కావాల్సిన విస్తృత స్థలం వంటి అనేక ప్రయోజనాలు ఉన్నాయని వివరించారు. పరిశ్రమల విస్తరణతో స్థానికులకు భారీగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. సమ్మిట్‌లో తెలంగాణ అభివృద్ధి లక్ష్యాలను, గ్లోబల్ ఇన్వెస్టర్ల భాగస్వామ్యాన్ని మరింత పెంచే మార్గాలను చర్చించినట్టు సమాచారం. అంతర్జాతీయ భాగస్వామ్యాన్ని ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలను వివరిస్తూ, రామగుండం-గోదావరిఖని ప్రాంతం పెట్టుబడులకు అత్యుత్తమ గమ్యం అవుతుందని రాజ్ ఠాకూర్ స్పష్టం చేశారు.

## ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సాంస్కృతిక వారధులు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** ....గుజరాత్‌లోని సర్దార్ పటేల్ విశ్వవిద్యాలయం నిర్వహించిన ఏడు రోజుల జాతీయ ఐక్యతా శిబిరంలో పాల్గొన్న దుర్గం మహేశ్వరికి ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అధ్యాపకులు కలిసి మంగళ వారం అభినందన సభ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాతవాహన విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్, ఖని పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఈ. మనోహర్ హాజరయ్యారు. ఎన్ఎస్ఎస్‌లో పాల్గొనడం విద్యార్థుల్లో ఐక్యత, క్రమశిక్షణ, సేవాభావం పెంపొందిస్తుందని పేర్కొన్నారు. జాతీయ ఐక్యతా క్యాంప్ భారత్ దేశంలోని భిన్న సంస్కృతులను ఒకే వేదికపై అనుభవించే అరుదైన అవకాశం అని అన్నారు. "ఈక భారత్ శ్రేష్ఠ భారత్ భావన క్యాంప్‌లో సాక్షాత్కారమవుతుంది" అని తెలిపారు. మహేశ్వరి పాల్గొనడం ద్వారా గోదావరిఖని యాస, తెలంగాణ సంస్కృతి జాతీయ వేదికపై ప్రతిధ్వనించినట్లు పేర్కొన్నారు. మహేశ్వరి మాట్లాడుతూ శిబిరంలో పాల్గొనే అవకాశం కల్పించిన విశ్వవిద్యాలయం, కళాశాల నిర్వహణకు కృతజ్ఞతలు తెలిపింది. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, వైస్ ప్రిన్సిపల్ ఏ. సాంబశివరావు, డా. ఎం. నరేష్, డా. డి. కిరణ్మయి తదితరులు మహేశ్వరికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డా. మనోహర్ ఆమెకు, ఆమె తల్లికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి సత్కరించారు. వాలంటీర్లు హర్షాతిరేకాలతో అభినందనలు తెలిపారు...



# నేరాలు-దారుణాలు

## ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య

ధర్మపురి, ప్రభాతవార్త:

ధర్మపురి మండలం నాగారం గ్రామానికి చెందిన మేడిశెట్టి తిరుపతి (38) అనే యువకుడు మంగళవారం ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్ఐ మహేష్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి తిరుపతి గత ఐదు సంవత్సరాల నుండి మానసిక వ్యాధితో బాధ పడుతున్నాడని, గతంలో సైతం మూడుసార్లు ఆత్మహత్య చేసుకోవడానికి యత్నించాడని తెలిపారు. మంగళవారం ఇంట్లో నుండి వెళ్లిపోయిన తిరుపతి గ్రామ శివారు నగల డంపింగ్ యార్డ్‌లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉండగా కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం రామారావు పల్లె గ్రామంలో శివారులో అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని మంగళవారం సాయంత్రం పట్టుకున్నట్లు చందుర్తి ఎస్ఐ, రమేష్ తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న కారణంగా రామారావు పల్లి గ్రామానికి చెందిన పెద్దిగారి మల్లేష్ అనే వ్యక్తి తన స్విఫ్ట్ డిజైర్ కార్‌లో అక్రమంగా 24 బీర్లను తరలిస్తుండగా ఫ్లయింగ్ స్క్వాడ్ టీం తనిఖీ లలో పట్టు పడడంతో ఫ్లయింగ్ స్క్వాడ్ ఇబ్బంది ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కోడ్ అమల్లో ఉన్నందున నేపథ్యంలో మద్యం తరలిస్తే, నిల్వ ఉంచుతే కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

## ముగిసిన ప్రచార పర్వం.. మొదలైన మద్యం, డబ్బుల పంపిణీ

చందుర్తి ప్రభాతవార్త:

స్థానిక సంస్థల సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల ప్రచార పర్వం మంగళవారం సాయంత్రం తో ముగియడంతో గ్రామాల్లో మద్యం, డబ్బుల పంపిణి కార్యక్రమం జోరుగా సాగుతుంది. చందుర్తి మండలంలో 19 గ్రామాల్లో ప్రచారపర్వం ముగియడంతో పోటీలో ఉన్న అభ్యర్థులు ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు అన్ని రకాల తంటాలు పడుతున్నారు. గ్రామాల్లో వార్డు సభ్యులు కూడా మద్యం, మాంసం పంపిణీ కార్యక్రమంలో నిమగ్నమయ్యారు. ఒక్కొక్క ఇంటికి కిలో మాంసం క్వాటర్ మందును పంపించేస్తున్నారు. ఎన్నికలు గురువారం జరుగుతున్న నేపథ్యంలో బుధవారం రాత్రి పెద్ద ఎత్తున డబ్బులను ఓటర్లకు పంపిణీ చేసేందుకు వార్డుల వారిగా ఓటర్ లిస్ట్ లను సిద్ధం చేస్తున్నారు. ఏది ఏమైనా ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో మద్యం ఏరులై పారుతుంది.

## ఉపాధి సిబ్బందే కూలీలు

ప్రభాతవార్త కొనరావుపేట:



ఉపాధి హామీ సిబ్బంది కూలీలుగా మారిన సంఘటన కోనరావుపేట మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం రాత్రి ఉపాధిహామీ సిబ్బంది మొదటి విడత ఎన్నికల్లో భాగంగా బ్యాలెట్ బాక్సులు ను ఎన్నికల కేంద్రానికి తరలిస్తున్న దృశ్యం గ్రామంలో కూలీలకు పని కల్పించి సాయంత్రం మండల పరిషత్ కార్యాలయంలో కూలి పనులు చేస్తున్న ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు


# కాంగ్రెస్ పాలనలో ప్రజాజీవనం అస్తవ్యస్తం

### గ్రామీణ ప్రాంతాల్లో దయనీయ స్థితిలో కులవృత్తులు
### ఓట్ల కోసం బెదిరింపులకు దిగుతున్న కాంగ్రెస్ నాయకులు
### కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల



**కోరుట్ల, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజా జీవనం అస్తవ్యస్థంగా మారిందని, గ్రామీణ ప్రాంతాల్లో కుల వృత్తులు దయనీయ స్థితిలో పడిపోయాయని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో రెండేళ్లుగా పాలన పడకేసిందని, పచ్చదనం, పరిశుభ్రత కోసం గ్రామ పంచాయతీలకు అందజేసిన ట్రాక్టర్లకు డీజీల్ పోసేందుకు కూడ నిధులు ఇవ్వని దీనస్థితికి చేరుకున్నాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో అన్ని వర్గాల సంక్షేమానికి కేసీఆర్ ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. ప్రతి ఏటా గ్రామ పంచాయతీలకు నిధులు అందించి కుల వృత్తులకు ప్రోత్సాహం అందించారని తెలిపారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో కులవృత్తులు పూర్తిగా దెబ్బతిన్నాయని మత్స్యకారులకు చేప పిల్లల పంపిణీ అటకెక్కిందని, గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీ ఊసేలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు పెట్టుబడి సాయం అందడం లేదని, రైతు బంధు డబ్బులు ఇప్పటికి ఖాతాల్లో జమ కాలేదన్నారు. ఆకాల వర్షాలతో పంట దిగుబడి తగ్గిందన్నారు. యాసంగికి పంట పెట్టుబడికి డబ్బులు లేక రైతులు ఇబ్బందులు పడుతున్న పట్టించుకునే నాథుడే లేడన్నారు. రైతులు అష్టకష్టాలు పడుతున్న ప్రభుత్వ పెద్దలు కనీసం స్పందించిన దాఖలాలు లేవని ఆరోపించారు. సన్నాలకు బోనస్ అందించేందుకు రూ. 300 కోట్లు విడుదల చేశామని చెప్పిన ప్రభుత్వం రైతులకు ఇప్పటి వరకు నయాపైసా ఇవ్వలేదని ధ్వజమెత్తారు. ఎకరం మక్క పంటకు ఆరు బస్తాల యూరియా అవసరం పడుతుందని, కానీ ప్రభుత్వం రెండు బస్తాల యూరియాను మాత్రమే అందించేందుకు రైతుల పాస్ బుక్కు ఆధార్ కార్డు సంధానం చేస్తూ ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్కు ఓటు వేస్తేనే ప్రభుత్వ పథకాలు వర్తింపజేస్తామని, ఇందిరమ్మ ఇళ్లకు బిల్లులు ఇవ్వమని, పింఛన్లు నిలిపివేస్తామని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. ప్రజలకు జవాబుదారిగా ఉండాల్సిన పాలకులు ఇలాంటి చవక బారు చర్యలకు దిగడం బాధాకరమన్నారు. తొలిరోజు గ్లోబల్ సమ్మిట్ లో ఎం ఓ యు లు కుదుర్చుకున్నట్లు పత్రికా ప్రకటనలు జారీ చేసిన ప్రభుత్వం ఒక పత్రికలో రెండు లక్షల కోట్లుగా, మరో పత్రికలో 3.97 లక్షల కోట్లుగా భిన్న కథనాలు ప్రచారం చేసుకోవడం విస్మయం కలిగించిందన్నారు. ఇలాంటి చౌకబారు ప్రకటనలతో మీడియా రంగాన్ని సీఎం రేవంత్ రెడ్డి తప్పుదోవ పట్టించారని విమర్శించారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు మెజార్టీ స్థానాలు కైవసం చేసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు దారిశెట్టి రాజేష్, ఫహీం, అతిక్, అన్వర్, వినోద్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## ఘనంగా అయ్యప్ప పడిపూజ

**కోరుట్ల, టౌన్, ప్రభాత వార్త**



పట్టణంలోని ఝాన్సీ రోడ్ లో ఎక్కల్ దేవి అమర్నాథ్ వారి కుమారుడు కన్నె స్వామి నిహాల్ పట్టణ పురోహితులు బ్రహ్మన్న గారి శంకర్ శర్మ వైదిక నిర్వహణలో గురు స్వామి గట్ల ఆనంద్ ఆధ్వర్యంలో పడి పూజ ఘనంగా నిర్వహించారు. ముందుగా అయ్యప్ప మరియు మిగితా దేవతా చిత్ర పటాలు, విగ్రహాలను ఉరేగింపుగా తీసుకొని అరటి ఆకులతో అలంకరించిన మంటపంలో ప్రతిష్టించి దేవతా విగ్రహాలకు ఫల పంచామృత అభిషేకాలు వైభవంగా జరిపారు. అయ్యప్ప స్వాముల భజన కీర్తనలతో పేట తుల్లి ఆటలతో పూజ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమం లో స్వాములు పి. శ్రీనివాస్, జి. శ్రీనివాస్,రాము, రాహుల్, శ్యామ్,మరియు భక్తులు పాల్గొన్నారు.

## భారత ప్రధాని అయ్యే అవకాశాలు వదులుకున్న గొప్ప త్యాగశీలి కాంగ్రెస్ సోనియాగాంధీ

**కోరుట్ల, ప్రభాతవార్త :**



భారత ప్రధాని అయ్యే అవకాశాలను వదులుకున్న గొప్ప త్యాగశీలి కాంగ్రెస్ అధినేత్రి, మాజీ ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియాగాంధీ అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు కొనియాడారు. మంగళవారం నియోజక వర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్ లో కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ జన్మద్నిన వేడుకల్లో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కేక్ కట్ చేసి, నాయకులు, కార్యకర్తలకు మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ యూపీఏ పార్లమెంటరీ పార్టీ సోనియాగాంధీని నాయకురాలిగా ఎన్నుకున్నప్పటికీ భారత దేశ ప్రధానమంత్రి అయ్యే అవకాశాలను, ప్రధాని పదవిని తిరస్కరించి మన్మోహన్ సింగ్ పేరు సోనియా సూచించారని ప్రధానమంత్రి పదవిని కూడా వదులుకున్న సోనియాగాంధీ గొప్ప త్యాగశీలి అని జువ్వాడి కృష్ణారావు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, నయీమ్, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం వేణు గోపాల్, కాంగ్రెస్ నాయకులు అన్నం అనిల్, మాజీ కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం, సంగ లింగం, సోగ్రాబి, యతిరాజం నర్సయ్య, శ్రీరాముల అమరేందర్, తెడ్డు విజయ్, ఎడ్ల రమేష్, కటుకం దివాకర్, చిట్యాల లక్ష్మీనారాయణ, వసీద్, ముజ్బిత్, రహీం, బన్న రాజేష్, దశరథం, కాశిరెడ్డి వెంకటరెడ్డి, రియాజ్, సోగ్రాబీ, యాటం అరుణ్, ముత్యాల గంగాధర్, నజ్జు, వసీం, రషీద్, పెండెం రమేష్, సదుల వెంకటస్వామి, కిరణ్, శ్రీను, జిందం లక్ష్మీనారాయణ, రంగు సత్యనారాయణ, నేమూరి భూమయ్య, రమేష్, రిజ్వాన్, లక్ష్మణ్, కిరణ్, సమీద్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



పంజాబ్ యూనివర్సిటీ చండీగఢ్ లో నిర్వహిస్తున్న 36వ జాతీయ స్థాయి బాల బాలికల అత్య పాత్య పోటీలకు ఎంపికైన జడ్.పి.హెచ్.ఎస్ గంభీర్పూర్ పాఠశాలకు చెందిన మ్యాకల వర్షిత్, మెట్టు గీతాంజలి, గౌతమ్ హై స్కూల్ కోరుట్ల కు చెందిన టీ. భరత్, హేమ యజ్ఞప్రియ ఎంపికయ్యారు. వీరిని జగిత్యాల జిల్లా ఆత్య పాత్య ప్రెసిడెంట్ వాసం నవీన్ కుమార్, సెక్రటరీ కొక్కుల రాజేష్, కథలాపూర్ మండల ఎస్ జీ ఎఫ్ కన్వీనర్ గౌటి. రవీందర్, గంభీర్పూర్ హై స్కూల్ పిడి వాసాల రాజు, గౌతమ్ హై స్కూల్ పీఈటి బి. వేణుగోపాల్, కోరుట్ల స్పోర్ట్స్ క్లబ్ మెంబెర్స్ అభినందలు తెలిపారు.

## చొప్పదండి ఎస్సై పై సీపీకి ఫిర్యాదు

**చొప్పదండి ప్రభాతవార్త,**

చొప్పదండి ఎస్ఐపై పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు ఈ మేరకు చొప్పదండి మండల పరిధిలోని ఆర్నాకొండ గ్రామంలోని ఏ ఫోర్ లిక్కర్ షాప్ గెజిట్ నెంబర్ 43 భాగస్వాములు ఎస్సై పై ఫిర్యాదు చేశారు.భాగస్వామ్య ఒప్పందానికి సంబంధించిన విషయంలో ఎస్సై ఒక వ్యక్తికి అనుకూలంగా ఉండి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు పార్టనర్ షిప్ కు సంబంధించి పూర్తిగా సివిల్ కమర్షియల్ అంశం అని ఫిర్యాదులో పేర్కొన్నారు మా అనుమతి లేకుండానే షాపులో వివాదంలో ఉన్న వ్యక్తిని కూర్చోబెట్టడంలో పాత్ర ఉందని ఆరోపించారు షాపులో బందెల రాహుల్ ను ఉంచగా దొంగతనం చేశారని పేర్కొన్నారు సివిల్ వ్యవహారంలో పోలీసుల జోక్యం చేసుకోకూడదని సుప్రీంకోర్టు స్పష్టంగా తెలిపిందని పేర్కొన్నారు దీనిపై దర్యాప్తు జరిపి ఎస్సై పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు ఫిర్యాదు చేసిన వారిలో అశోక్ శ్రీను కొమురయ్య మానస దండే మల్లేశం మరికొందరు ఉన్నారు ఈ సంఘటనపై ఎస్సై నరేష్ రెడ్డి నీ వివరణ కోరగా తాను ఎవరిని బెదిరింపులకు గురి చేయలేదని తెలిపారు ఇద్దరూ ప్రభుత్వ ఉద్యోగులు వారి భార్యలను వాటాదారులుగా చేరుస్తూ బినామీ పేరుతో షాపును సొంతం చేసుకున్నారని తెలిపారు ఒకరు లక్ష రూపాయలు మరొకరు రెండు లక్షలు చెల్లించి బినామీ పేరుతో షాపును సొంతం చేసుకున్నారని ఫిర్యాదు రిజిస్టర్ పోస్టులో రావడంతో వారిని నేను పిలిపించానని పేర్కొన్నారు పిలిపించి ఇది ఎక్సైజ్ శాఖకు సంబంధించిన అంశమని తమ శాఖకు సంబంధించిన అంశం కాదని కూడా సూచించినట్లు పేర్కొన్నారు

## క్షయ మధుమేహగ్రస్తులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు

**వెంకటాపురం ప్రభాత వార్త,**



మంగళవారం రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏదిరా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు,జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ చంద్రకాంత్ ఆదేశాల మేరకు ఏదిరా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాలలో క్షయ అనుమా నితులను, మధుమేహం ఉన్న వారిని వెంకటాపురం తీసుకొని వచ్చి వైద్యాధికారి సూర్య తేజ ఆధ్వర్యంలో క్షయ నిర్ధారణ పరీక్షలు,టీ హబుకు రక్తపూత సేకరణ తీసుకోవడం జరిగింది. సబ్ సెంటర్ వారిని గుర్తించి 58 మందికి క్షయ వ్యాధి నిర్మూలన కొరకు నిర్ధారణ పరీక్షలు నిర్వర్తించడం జరిగింది. ఈ కార్య క్రమంలో వైద్యాధికారి సూర్య తేజ,హెచ్ ఈ ఓ. కోటిరెడ్డి, సూపర్వైజర్, వెంకటేశ్వర్లు, ల్యాబ్ టెక్నీషియన్, గురుదేవ్,రవి,హెల్త్ అసిస్టెంట్స్ రాజేష్, భూపతి,ఆరోగ్య కేంద్రం ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో మొదటి విడత ఎన్నికలు జరుగనున్న గోవిందరావుపేట, ఎస్ ఎస్ తాడ్వాయి, ఏటూరు నాగారం మండలాల పోలింగ్ సిబ్బంది మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి. ఎస్.,జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ సమక్షంలో నిర్వహించారు. ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ నిర్వహించిన ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్లు నిశితంగా పరిశీలించారు. ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. అయితే నామినేషన్ల ఉపసంహరణ నాటికే ఏకగ్రీవమైన సర్పంచ్, వార్డు స్థానాలతో కూడిన గ్రామ పంచాయతీలకు పోలింగ్ జరపాల్సిన అవసరం లేకపోవడం వల్ల ర్యాండమైజేషన్ ప్రక్రియ నుండి మినహాయింపు కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.సోనియా గాంధీ నాయకత్వం.. రాహుల్ గాంధీ నాయకత్వం వర్ధిల్లాలి..జీవన్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి.. అంటూ నినాదాలు చేశారు.మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు.మాజీ మంత్రి వర్యులు జీవన్ రెడ్డి, డీ సీసీ అధ్యక్షుడు గాజంగి నందయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి, సంబురాలు నిర్వహించారు.ఈ సందర్భంగామాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి మాట్లాడుతూ...అఖిల భారత కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీతెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆకాంక్ష సోనియా గాంధీ నెరవేర్చారు.కరీంనగర్ లో ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేశారు.ఆత్మబలిదానాలకు ముగింపు పలుకాలని సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు.సామాజిక తెలంగాణ ఏర్పాటు కావాల్సిన అవసరం ఉంది.తెలంగాణ అభివృద్ధి..అన్ని సామాజిక



వర్గాల భాగస్వామ్యంతో సాధ్యం అవుతుంది.భారత్ జోడో.. రాహుల్ గాంధీ మార్గదర్శకులు అయ్యారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు మూలం సోనియా గాంధీ..తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చి ప్రజల గుండెల్లో నిలిచిపోయారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండ శంకర్, దుర్గయ్య, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, గాజుల రాజేందర్ , రఘువీర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## పోలీసుల ఫ్లాగ్‌మార్చ్..

### ఎన్నికల భద్రతపై నమ్మకం కలిగించిన బృందం

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**



కొడిమ్యాల మండలకేంద్రంలో ఎన్నికల భద్రతా చర్యలలో భాగంగా మంగళవారం రోజున పోలీసులు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. మల్యాల సీఐ నీలం రవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిబ్బంది ప్రధాన రహదారులు, మార్కెట్ ప్రాంతం, కాలనీలు చుట్టూ పర్యటించి ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించారు. రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తయ్యాయని సీఐ రవి తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన నిఘా పెట్టినట్లు ఆయన తెలిపాడు. ఎన్నికల సమయంలో చట్టం చేతిలోకి తీసుకునే చర్యలను సహించబోమని, చిన్న సంఘటనలనే కఠినంగా తీసుకుంటామని స్పష్టం చేశారు. ఫ్లాగ్‌మార్చ్ సందర్భంగా పోలీసులు స్థానికులతో మాట్లాడి శాంతి భద్రతల పరిరక్షణలో తమకు సహకరించాలని కోరారు. స్వేచ్ఛ, న్యాయసమ్మతమైన ఎన్నికల కోసం ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవచ్చని భరోసా ఇచ్చారు. కొడిమ్యాల పోలీసులు అన్ని బూత్ లలో భద్రతా సిబ్బంది నియామకం, రౌండ్ల పర్యవేక్షణ, వాహన తనిఖీలు వంటి ముందస్తు చర్యలను ఇప్పటికే అమలు చేస్తున్నారు.

## కబడ్డీలో సింగరేణికి రన్నరప్

### ఏరియా1 నుంచి ముగ్గురు .

### అథ్లెట్ల ప్రతిభకు జియం లలిత్ కుమార్ అభినందనలు.



**గోదావరిఖని ,ప్రభాతవార్త:**కొత్తగూడెంలో నవంబర్ 28, 29, 30 తేదీల్లో జరిగిన కోల్ ఇండియా స్థాయి కబడ్డీ పోటీల్లో దేశవ్యాప్తంగా 8 బొగ్గు రంగ సంస్థల జట్లు పోటీపడ్డాయి. ఇందులో సింగరేణి జట్టు రన్నరప్‌గా నిలిచి సిల్వర్ మెడల్ సాధించింది.ఈ విజయంతో రామగుండం ఏరియా–1 తరఫున పాల్గొన్న క్రీడాకారులు కైలసకోటి శ్రీనివాస్ (ఇపి ఆపరేటర్–ఓసి5), బుద్ధా శ్రీనివాస్ (హెచ్డిఓఎమ్–ఓసి5), మీస హరీష్ (మైనింగ్ సర్దార్–జీడికే 1,3 ఇంక్లైన్)తమ ప్రతిభతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు.ఈ ముగ్గురు అథ్లెట్లకు ఏరియా–1 జియం లలిత్ కుమార్ ప్రత్యేక సన్మానం చేసి మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ!!ఉద్యోగులు క్రీడల్లో పాల్గొనడం వల్ల ఆత్మవిశ్వాసం, మానసికోల్లసం పెరుగుతుంది. ఏరియాలోని ఉద్యోగులు వివిధ క్రీడా పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను మరింత వెలుగు లోనికి తేవాలి" అన్నారు.కార్యక్రమంలో ఎస్.ఓ టు జియం చంద్రశేఖర్, ఎజియం (ఐఇడి) ఆంజనేయులు, పర్సనల్ మేనేజర్ యం. రవీందర్ రెడ్డి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ జి. హనుమంతరావు, స్పోర్ట్స్ సూపర్వైజర్ హెచ్. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీర్పూర్ మండలంలో పోలీసుల శాంతి కవాత్

### ప్రజలను అభ్యర్థులు ఎటువంటి ప్రలోభాలకు గురి చేయొద్దు

### ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

### జగిత్యాల రూరల్ సిఐ సుధాకర్

**బీర్‌పూర్ ప్రభాత వార్త:**జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం మండలం లో 2 వ విడత గ్రామపంచాయతీ ఎలక్షన్లను పురస్కరించుకొని పోలీసుల శాంతి కవాతు కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రస్తుతం జరుగుతున్న గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ప్రజల్లో భరోసా కల్పించడానికి నిర్భయంగా ఓటు వేసేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మండలంలోని బీర్పూర్ మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం నుండి శాంతి స్థూపం వరకు గ్రామ వీధుల వెంట మరియు తుంగూరు గ్రామంలోని ప్రధాన వీధుల వెంట శాంతి కవాతును జగిత్యాల రూరల్ సీఐ దామెర సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలలో ఎవరు ఎటువంటి ప్రలోభాలకు గురి చేయొద్దని , మద్యం పంపిణీ ఇతర చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు.ఎన్నికలు శాంతి యుతంగా నిర్వహించడానికి ఎలక్షన్ కమీషన్ ఆద్వర్యం లో పనిచేస్తున్నట్టు తెలిపారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు ప్రతి ఒక్కరూ కచ్చితంగ పాటించాలనీ తెలిపారు.ఎన్నికలలో ఎటువంటి అవకాతవకలు జరిగిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్కు ఇన్ఫర్మేషన్ ఇవ్వాలని 100 నెంబర్కు కాల్ చేసి తెలియపరచవచ్చునని తెలిపారు. గ్రామాలలో ప్రజలు యువకులు ప్రతి ఒక్కరూ గ్రామానికి నిజాయితీగా పనిచేసే నాయకులను ఎన్నుకోవాలని , ఎవరైనా ఎటువంటి భయభ్రాంతులకు గురిచేసిన, వెంటనే పోలీసులకు తెలియపరచాలని, ఓటర్లను బలవంతంగా ఇబ్బంది పెట్టొద్దని స్వేచ్ఛగా నచ్చిన వారికి గ్రామానికి మంచి చేసే వారికి ఓటు వేసి మంచి నాయకున్ని ఎన్నుకోవాలని తెలియపరచారు.ఈ కార్యక్రమంలో బీర్పూర్ ఎస్సై రాజు, జగిత్యాల రూరల్ ఎస్సై ఉమాసాగర్, రాయికల్ ఎస్సై సుధీర్ రావు సారంగాపూర్ ఎస్సై గీత మరియు సర్కిల్ పోలీస్ సిబ్బంది శాంతి కవాతులో పాల్గొని ప్రజల్లో చైతన్యం నింపారు. శాంతి కవాతు ముగింపులో భాగంగా ప్రజలను సమావేశపరిచి ఎన్నికల ప్రవర్తన నియమావళిని , పోలింగ్ రోజు పౌరులు ఇక్కడ పాటించవలసిన నియమాలను బాధ్యతలను పోలీసులు తెలియజేశారు.




## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**రుద్రంగి ప్రభాత వార్త:**



రుద్రంగి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని కేక్ కట్ చేసారు. ఈ సందర్భముగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ.. డిసెంబర్ 9 నాడు సోనియా గాంధీ యావత్ తెలంగాణ ప్రజానీకాని ఆకాంక్షను నెరవేర్చారని, తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన మహా తల్లి సోనియా గాంధీ అని అన్నారు. సోనియా గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలపడుతూ ముందుకు పోతుందన్నారు. రాజన్న ఆశీస్సులతో సోనియా గాంధీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముగిసిన ప్రచార పర్వం

### -మొదలైన మద్యం, డబ్బుల పంపిణీ

**చందుర్తి ప్రభాతవార్త:**

స్థానిక సంస్థల సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల ప్రచార పర్వం మంగళవారం సాయంత్రం తో ముగియడంతో గ్రామాల్లో మద్యం, డబ్బుల పంపిణి కార్యక్రమం జోరుగా సాగుతుంది. చందుర్తి మండలంలో 19 గ్రామాల్లో ప్రచారపర్వం ముగియడంతో పోటీలో ఉన్న అభ్యర్థులు ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు అన్ని రకాల తంటాలు పడుతున్నారు. గ్రామాల్లో వార్డు సభ్యులు కూడా మద్యం,మాంసం పంపిణీ కార్యక్రమంలో నిమగ్నమయ్యారు. ఒక్కొక్క ఇంటికి కిలో మాంసం క్వాటర్ మందును పంపించేస్తున్నారు. ఎన్నికలు గురువారం జరుగుతున్న నేపథ్యంలో బుధవారం రాత్రి పెద్ద ఎత్తున డబ్బులను ఓటర్లకు పంపిణీ చేసేందుకు వార్డుల వారిగా ఓటర్ లిస్ట్ లను సిద్ధం చేస్తున్నారు. ఏది ఏమైనా ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో మద్యం ఏరులై పారుతుంది.

## యువత సమయం కేటాయించి రక్తదానం చేయాలి

### బి2 ఫౌండేషన్ అధ్యక్షుడు బెజ్జంకి నరేష్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయడం ప్రతీ ఒక్కరు కనీస బాద్యతగా భావించాలని బి2 ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బెజ్జంకి నరేష్ ఉద్ఘాటించారు. పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి గ్రామానికి చెందిన వృద్దురాలికి అత్యవసర శస్త్ర చికిత్స నిమిత్తం రెండు యూనిట్ల రక్తం అవసరం కాగా బి2 ఫౌండేషన్ ఆద్వర్యంలో మంగళవారం రక్తదానం చేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ, సమయాభావం వల్ల రక్తదాతలు రక్తదానం చేయడానికి ముందుకు రావడంలేదని, దీనివలన అత్యవసర సమయంలో రక్తం అందక చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. రక్తదాతల ఆలోచన విధానం వలన రోగులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతసమయాన్ని కేటాయించి మరీ రక్తదానం చేయాలని యువతను కోరారు. కాగా 41వసారి రక్తదానం చేసి నరేష్ యువతకు ఆదర్శంగా నిలిచాడు. ఆయనతో పాటు నాగులమల్యాల సతీష్ అనే యువకుడు సైతం రక్తదానం చేశాడు.

## ఉప సర్పంచ్ పదవికి పెరిగిన డిమాండ్

### జోరుగా వార్డు సభ్యులతో బేరాలు

**కోనరావుపేట ప్రభాతవార్త:**

పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ పదవితో పాటు ఉప సర్పంచ్ పదవికి కూడా తీవ్ర డిమాండ్ నెలకొంది. రిజర్వేషన్లు కలిసిరాని చోట్ల, వార్డు మెంబర్‌గా గెలిచి ఉప సర్పంచ్ పదవి దక్కించుకోవాలని ఆశావహుల ప్రయత్నిస్తున్నారు పంచాయతీ నిధులు, బిల్లుల చెల్లింపుల్లో సర్పంచ్, సెక్రటరీతో పాటు ఉప సర్పంచ్‌కు కూడా 'జాయింట్ చెక్ పవర్' ఉండటమే దీనికి ప్రధాన కారణం. మేజర్ పంచాయతీల్లో ఈ పదవి కోసం రూ.5 లక్షల నుంచి 10 లక్షల వరకు ఖర్చు చేసేందుకు కూడా వెనకాడటం లేదు వార్డు సభ్యులను తమ వైపు తిప్పుకోవడానికి భారీగా నగదు ఆఫర్లు కూడా ఇస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. కొన్ని గ్రామంలో ఇప్పటికే ఉపసర్పంచ్ అభ్యర్థులు వార్డు సభ్యులకు డబ్బులు ఇచ్చి గెలిపించే దిశలో ఉన్నారు సర్పంచ్ అభ్యర్థితో పాటు ఉపసర్పంచ్ అభ్యర్థి కూడా వార్డు సభ్యుల గెలుపు కోసం ప్రచారాలు చేస్తున్నారు కొన్ని గ్రామాలలో ఉపసర్పంచ్ అభ్యర్థులు కూడా పోటాపోటీగా ఖర్చు పెడుతూనారు

## ఘనంగా సోనియా గాంధీ 79 జన్మదిన వేడుకలు.

మెట్టుపల్లి అర్బన్, ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ 79 వ జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ సర్పంచ్ ప్రముఖ న్యాయవాది టి పిసిసి నాయకులు కొమిరెడ్డి లింగారెడ్డి ఆధ్వర్యంలో సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఘనంగా కేక్ కోసి మిఠాయిల పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సోనియా గాంధీ కాంగ్రెస్ పార్టీ పక్షాన భారతదేశం లో బడుగు బలహీన వర్గాలకు చేసిన సేవలు కొనియాడారు భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ దేశంలో అధికారం వస్తే ఎస్సీ ఎస్టీ మైనార్టీ ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయని ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్టణ మైనారిటీ సెంట్రల్ కమిటీ మాజీ అధ్యక్షులు ఎస్.కె వకీల్ పట్టణ మాజీ అధ్యక్షులు ఖమ్మం నాగరాజు కరీంనగర్ పంచాయతీ సెక్రటరీ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కుందేళ్ళ మురళి, తూర్పు లక్ష్మయ్య రైతు నాయకులు కొమ్మిరెడ్డి నడిపి లింగారెడ్డి,ఎన్ ఎస్ యూ ఐ పట్టణ నాయకులు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ ఉద్యమ స్ఫూర్తి భావితరాలకు ఆదర్శం

మెట్ పల్లి లో ఘనంగా విజయ్ దివస్ వేడుకలు.

తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం.

బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు.





**మెట్ పల్లి,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ ఉద్యమ స్ఫూర్తి భావితరాలకు ఆదర్శమని,కేసీఆర్ ఆమరణ దీక్షతో నాటి కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి తెలంగాణ రాష్ట్రం ప్రకటించిందని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు.తెలంగాణ రాష్ట్రం ప్రకటించిన రోజైన డిసెంబర్ 9 ని పురస్కరించుకొని మంగళవారం పట్టణంలో బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి,తెలంగాణ తల్లి విగ్రహానికి బిఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పాలాభిషేకం చేసి,పూలమాలలు వేసి,ఘనంగా దీక్షా దివస్ కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాటా ్లడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చావు నోట్లో తల పెట్టారని, ఆయన ఉద్యమ స్ఫూర్తి భావితరాలకు ఆదర్శమని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారుల ధైర్య సాహసం చరిత్రలో చిర స్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఈకార్య క్రమంలో బీఆర్ఎస్ నాయకులు బోయినపల్లి చంద్రశేఖర్ రావు, అంగడి పురుషోత్తం, బంగారు కాళ్ల కిషోర్, భీమనాతి సత్యం,వొజ్జెల శ్రీనివాస్, ఎనగందుల శ్రీనివాస్, చేగొండ శ్రీనివాస్,జియా,గజం రవి,మన్నేఖాన్,తదితరులు పాల్గొన్నారు.

## నేడు రెండు గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం

మల్యాల, ప్రభాత వార్త

మల్యాల మండలం ముత్యంపేట, గుడిపేట గ్రామాలలో విద్యుత్ మరమ్మతు పనులు చేపడుతున్నందున రెండు గ్రామాల్లో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని మల్యాల దుస దయానంద్ తెలిపారు, మంగళవారం ఆయన మాట్లాడుతూ, ముత్యంపేట 11 కె.వి విద్యుత్ ఫీడర్ పరిధిలో విద్యుత్ తీగలకు అంతరాయం కలిగిస్తున్న చెట్ల కొమ్మలను తొలగించడమే కాకుండా విద్యుత్ మరమ్మతు పనులు చేపట్టుతున్నందున ఈ నెల 10 బుధవారం రోజున ఉదయం 8, 30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని మల్యాల దయానంద్ తెలిపారు, దీని కారణంగా విద్యుత్ స్టేషన్ పరిధిలోని ముత్యంపేట, గుడిపేట వ్యవసాయదారులకు ,గృహ వినియోగదారులకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు,

## తల్లిని పట్టించుకోవడం లేదని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

చొప్పదండి ప్రభాతవార్త,

తల్లిని పట్టించుకోవడంలేదని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు ఈమెరకు చొప్పదండి పట్టణానికి చెందిన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు వారి పెద్ద సోదరుడు ఆ రెల్లి శ్రీనివాస్ తల్లిని పట్టించుకోవడంలేదని రెండవ సోదరుడు తిరుపతి తాను మాత్రమే తల్లిని చూసుకుంటున్నామని ఫిర్యాదులో పేర్కొన్నారు ఆస్తులను సమానంగా తీసుకున్నప్పుడు బాధ్యత కూడా ఉంటుందని దీనిపై జిల్లా కలెక్టర్కు ఆర్డిఓకు కూడా ఫిర్యాదు చేసినట్లు చంద్రశేఖర్ గౌడ్ తెలిపారు

## అమ్మకు ఘనంగా సన్మానం

కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త,



కరీంనగర్ నగరంలోని సరస్వతి నగర్ కు చెందిన కొడుకులు తల్లికి ఘనంగా సన్మానం చేసి అమ్మకున్న ఔదార్యాన్ని చాటి చెప్పారు ఈ మేరకు రోడ్డ జమున రమేష్ కుమార్ దంపతులు సాయి కుమార్ సంధ్య దంపతులు వారి తల్లికి అమ్మకు పాదపూజ పేరిట ఘనంగా సన్మానం చేశారు ఈ సందర్భంగా అమ్మ పాదాలను కడిగి మెడలో పూలదండ వేసి అమ్మ గొప్పతనాన్ని చాటి చెప్పారు ఈ కార్యక్రమంలో కూతురు శోభారాణి మనుమలు మనుమరాలు రోడ్డ అన్వేష్ రొడ్డ అర్చన కరుణ రాకేష్ స్వప్న శాంతి తిరుపతి సంజయ్ వైష్ణవి తదితరులు పాల్గొన్నారు

## గ్రామ అభివృద్ధికి సహకారం అందజేస్తాం

గంగాధరలో సర్పంచ్ అభ్యర్థి పడాల భాగ్యలక్ష్మీ రాజన్నకు మద్దతుగా ప్రచారంనిర్వహించినఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**గంగాధర,ప్రభాత వార్త:** గంగాధర గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకారం అందజేస్తామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హామీ ఇచ్చారు. మంగళవారం గంగాధరలో సర్పంచి అభ్యర్థి పడాల భాగ్యలక్ష్మి రాజన్న కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామంలో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తా మన్నారు. గ్రామంలో పెండింగ్లో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి సహకారం అందజేస్తామన్నారు. గ్రామంలో సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తామన్నారు. సర్పంచ్, ఎంపీటీసీగా, రెండుసార్లు ఓడిపోయిన పడాల భాగ్యలక్ష్మి రాజన్నకు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. అధికార పార్టీతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## ప్రతి విద్యార్థిని సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలి

మెట్ పల్లి కోరుట్ల గైనకాలజిస్ట్ సొసైటీ అధ్యక్షురాలు డా. స్వీతి అనూప్




**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :** విద్యార్థినిలు, మహిళలు సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలని మెట్పల్లి కోరుట్ల గైనకాలజిస్ట్ సొసైటీ అధ్యక్ష రాలు డా. స్వీతి అనూప్ పేర్కొన్నారు. మంగళవారం అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినోత్స వం సందర్భంగా పట్టణంలోని రవీంద్ర గర్ల్స్ కాలేజీలో అవగాహన సదస్సు ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థినీ పర్స నల్ డేటా ఎవరికి ఇవ్వవద్దని అలాగే మహిళలకు రక్షణగా ఎన్నో చట్టాలు ఉన్నాయని వాటిని తెలుసుకోవాలన్నారు. మహిళలపై అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తులపై ధైర్యంగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని విద్యార్థినీలకు సూచించారు. అనంతరం పలువురు మహిళా గైనకాలజిస్ట్ డాక్టర్లు విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. మహిళలు చైతన్యవంతులుగా ఉండాలని సమస్యలను ఏకదాటిగా ఎదుర్కోవాలని భయపడవద్దని విద్యార్థినిలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ డా. హెప్సి భ గైనకాలజిస్ట్ డాక్టర్లు డా.మానస, డా. జోష్నా, డా. అనురాధ, , డా. రాజలక్ష్మి, డా. సవిత, డా. పద్మా రెడ్డి, డా. శ్రీలత, కళాశాల కరస్పాండెంట్ సుద్దాల రాజేశ్వర్ గౌడ్, ప్రిన్సి పాల్ శ్రీనివాస్, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు

## చెక్ పోస్ట్ ను పరిశీలించిన అదనపు ఎస్పి

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



స్థానిక సర్పంచ్ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో జిల్లా సరిహద్దు ప్రాంతంలోని గండి హనుమాన్ ఆలయం వద్ద ఉన్న చెక్ పోస్ట్ ను జగిత్యాల జిల్లా అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి పరిశీలించారు. అనంతరం రిజిస్టర్ లను పరిశీలించారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ టిఎస్ మోడల్ స్కూల్ ని సందర్శించి అధికారులతో మాట్లాడారు. అదనపు ఎస్పీ వెంట మెట్పల్లి డి.ఎస్.పి రాములు, ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా పండ్లు పంపిణీ



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** కాంగ్రేస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా పట్టణంలోని సాయి శ్రీనివాస ఆసు పత్రిలో కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర నాయకులు బిజ్జా రపు శ్రీనివాస్ మంగళవారం రోగులకు పండ్లు పంపిణి చేశారు.ఈకార్యక్రమంలో నాయకులు అబ్దుల్ హఫీజ్, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి కంబ సురేష్,హాస్పిటల్ మేనేజ్మెంట్ అవుట్ల లక్ష్మణ్, హాస్పిటల్ సిబ్బంది ప్రశాంత్, నితిన్, శ్రీకాంత్, సింధు, దీపిక, మనీషా తదితరులు పాల్గొన్నారు.

# మొదటి విడత ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

**జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే700 మంది పోలీస్ లతో పటిష్ట బందోబస్తు**

**సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త**

:జిల్లాలో పటిష్టమైన ప్రణాళికతో ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా మొదటి విడత ఎన్నికలు నిర్వహించేందుకు పోలీస్ శాఖ పరంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు. ఎన్నికల విధుల్లో భాగంగా పోలీస్ అధికారులు,సిబ్బందితో జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ ఎన్నికల విధులకు సంబంధించి విధులపై మంగళవారం దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ జిల్లాలో పటిష్టమైన ప్రణాళికతో ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా మొదటి విడత ఎన్నికలు నిర్వహించేందుకు పోలీస్ శాఖ పరంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు.శాంతి యుత వాతవారణంలో మొదటి విడత ఎన్నికలు నిర్వహించడానికి రూట్ మొబైల్స్ 25 , జోనల్ టీమ్స్ ఇన్స్పెక్టర్ స్థాయి అధికారితో 07,క్విక్ రియాక్షన్ టీమ్స్ 05 , స్ట్రయికింగ్ ఫోర్స్ 02



ఏర్పాటు చేసి మొత్తంగా 700 మంది పోలీస్ సిబ్బందిని విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది పోలింగ్ కేంద్రాన్ని పోలింగ్ సమయంలో,కౌంటింగ్ సమయంలో ఎట్టి పరిస్థితులలోనూ వదిలి వెళ్లవద్దని,రూట్ మొబైల్ అధికారులు తరచు తనకు కేటాయించిన రూట్లలలో పెట్రోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన, ఎన్నికల నియమావళి ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ లు, ఎస్.ఐ లుపాల్గొన్నారు.




# తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన అదనపు కలెక్టర్

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**



సమీకృత కార్యాలయాల సముదాయంలో రోడ్స్ అండ్ బిల్డింగ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని మంగళవారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గడ్డం నగేష్ ఆవిష్కరించారు. విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు, సిబ్బంది హాజరు కాగా, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పాటిస్తూ అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ ఈఈ నరసింహాచారి, సీపీఓ శ్రీనివాసాచారి, డోర్స్ అధ్యక్షుడు డీవీ హెచ్ ఓ రవీందర్ రెడ్డి, ఏవో రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధుల ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలి

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

ఒండవ సాధారణ గ్రామ పంచాయతి ఎన్నికల దృష్ట్యా గంభీరావుపేట మండలంలో ఓటరుగా నమోదు అయి వుండి, 3 వ విడత ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలని తహసిల్దార్ మారుతి రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫారం 14 ను స్థానిక తహశీల్దారు కార్యాలయం, ఎంపిడిఓ కార్యాలయంలో గాని సమర్పించి పోస్టల్ బ్యాలట్ తీసుకోవాలని కోరారు. 12,13 తేదీలలో ఎన్నికల ఫెసిలిటేషన్ సెంటర్ లో పోస్టల్ బ్యాలట్ ను వినియోగించుకోవాలని పేర్కొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త**



జిల్లా కేంద్రంలో సోనియ ాగాంధీ జన్మదిన వేడ ుకలను పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం సోనియాగాంధీ జన్మదిన సందర్భంగా డిసిసి చైర్మన్ సంగీతం శ్రీనివాస్ గాంధీ చౌక్ లో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, సూర దేవరాజు, ఆకునూరి బాలరాజ్, గోలి వెంకటరమణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు.

**.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.**



.తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్ టోనీ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రధాత యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ నేతలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన ఇంచార్జి కలెక్టర్

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**

అవినీతి నిరోధక శాఖ వారోత్సవాల సందర్భంగా రూపొందించిన పోస్టర్లను సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ సీఐ పున్నంచందర్, కలెక్టరేట్ ఏఓ రాంరెడ్డి, పర్యవేక్షకులు శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్ అభ్యర్థి ఫ్లెక్సీని చించివేసిన దుండగులు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండలములోని వల్లంపట్ల గ్రామ సర్పంచ్ అభ్యర్థి కీసర సుజాత ఫ్లెక్సీని గుర్తు తెలియని వ్యక్తులు చించివేసిన ఘటన కలకలం రేపింది. గ్రామ దసరా బండ వద్ద సర్పంచ్ అభ్యర్థులు నేరెళ్ల విజయ్,కీసర సుజాతల ప్రచార ఫ్లెక్సీలను రెండు రోజుల క్రితం పక్క పక్కన ఏర్పాటు చేశారు.అయితే సోమవారం రాత్రి సుజాతకు సంబంధించిన ఫ్లెక్సీని గుర్తు తెలియని వ్యక్తులు పూర్తిగా చించి వేయడముతో అభ్యర్థి పోలీసులకు సమాచారం అందించారు.విచారణ కోసం పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. అనంతరం అభ్యర్థి స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఘటనకు పాల్పడిన గుర్తు తెలియని వ్యక్తులపై విచారణ చేపట్టాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

# గ్లోబల్ సమ్మిట్ లో...ప్రత్యేక ఆకర్షణగా సిరిసిల్ల

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవా**



తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ లో నల్లా విజయ్ ప్రత్యేకంగా ప్రదర్శించిన అగ్గిపెట్టె లో ఇమిడి పోయే సిరిసిల్ల చీర ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.హ్యాండ్లూమ్, టెక్స్టైల్, హ్యాండి క్రాఫ్ట్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మేళా లో విజయ్ ఈ చీరను ప్రదర్శించగా సమ్మిట్ లో పాల్గొన్న వ్యాపార వేత్తలు ఆసక్తి గా తిలకించారు.చీర వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# ఆటలో దిట్ట ఆశ్రిత సాయి

**.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.**



.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనీ అశ్వాపురం నేషనల్ టర్ఫ్ వికెట్ టోర్నమెంట్లో నేషనల్ క్రికెట్ స్టేడియంలోని జరిగిన 69వ అండర్ 14వ క్రికెట్ టోర్నీ జరిగింది. ఇందులో రాష్ట్రంలోని అన్ని జిల్లాలు క్రీడాకారులు నుండి పాల్గొన్నారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా తరఫున సారంపల్లి గ్రామానికి చెందిన పాలకుర్తి అశ్విత సాయి బ్యాటింగ్,బౌలింగ్ లో విశేషంగా రాణించి జట్టును విజేతగా నిలపడం జరిగింది.క్రికెట్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పాలకుర్తి సాయిని,కోచ్ కిషన్ ను తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్ టోనీ ,ఎంఎంసీ ఉపాధ్యక్షులు నరసింహ గౌడ్,పార్టీ నాయకులు అభినందించారు.ఈ సందర్భంగా భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదిగి దేశానికి గర్వకారణంగా నిలవాలని సొంత గ్రామానికి, కన్నవారికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని పలువురు నాయకులు క్రీడాకారునికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# ఇంటి పన్ను వసూలు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలి

**సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త**

సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలో ఇంటి పన్ను వసూలు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలో ఇంటి, నీటి పన్ను వసూలు, ట్రేడ్ లైసెన్స్, తడి, పొడి చెత్త సేకరణ, వివిధ అభివృద్ధి పనుల పురోగతి, సిబ్బంది, వాహనాల అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలో ఇప్పటిదాకా ఇంటి, నీటి పన్ను వసూలుపై ఆరా తీశారు. అధికారులు, సిబ్బందితో ఒక ప్రణాళిక ప్రకారం వసూలు చేయాలని సూచించారు. మున్సిపల్ పరిధిలో తడి, పొడి చెత్త సేకరణ, ఎన్ని ట్రాక్టర్లు, ఆటోలు ఉన్నాయి, సెగ్రిగేషన్ చేసే అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే ప్రారంభించిన రోడ్లు, మురుగుకాలువలు, జంక్షన్ల అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మున్సిపల్ పరిధిలో దుకాణ సముదాయాల వివరాలపై ఆరా తీశారు. ట్రేడ్ లైసెన్స్, మెప్మా పరిధిలో మహిళా సంఘాల పురోగతిపై వివరాలు అడిగితెలుసుకున్నారు.ఈ సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, అన్వేష్, డీటీసీపీఓ అన్సార్, డీఈలు, టీపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి

**-జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**-ఎన్నికల నిర్వహణపై అధికారులతో సమీక్ష**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;**

జగిత్యాల జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు ర్యాండమైజేషన్ విధానంలో ఎన్నికల సిబ్బంది కేటాయింపు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఈ ప్రక్రియ నిర్వహించారు. అనంతరం ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై లోకల్ బాడీస్ అడిషనల్ కలెక్టర్ బి. రాజ గౌడ్, ఎలక్షన్ అబ్జర్వర్లు, జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వారీగా రాండమైజేషన్లో పోలింగ్ సిబ్బందిని కేటాయించినట్లు పేర్కొన్నారు. ర్యాండమైజేషన్లో పోలింగ్ అధికారులు1406 (పీవో ప్రిసైడింగ్ ఆఫీసర్స్ ), ఇతర పోలింగ్ అధికారులు 2005 (ఓపివో )లను మొదటి విడత కొరకు కేటాయించినట్లు తెలిపారు.



నియమించిన ఎన్నికల సిబ్బంది ఎలాంటి తప్పిదాలు జరగకుండా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పూర్తి నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే మండలాల్లో బ్యాలెట్ బాక్సులు, పోస్టల్ బ్యాలెట్ల తరలింపు, ఎన్నికల సంబంధించిన ఏర్పాట్లను జిల్లా పంచాయతీ అధికారి రఘువరన్ జిల్లా కలెక్టర్ కు వివరించారు.

# సాగిపోతున్న మహాభారత నవాహ్నిక ప్రవచన జ్ఞానయజ్ఞం

**జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:**



జగిత్యాల పట్టణ స్థానిక ధరూర్ శివారు కరీంనగర్ రోడ్డు లోని రెడ్డిఫంక్షన్ హాల్ లో గత 4 రోజులుగా అత్యంత వైభవవోపేతంగా, సాగిపోతున్న మహాభారత నవాహ్నిక ప్రవచన జ్ఞాన యజ్ఞం, ఉర్రూతలూగిస్తూ సాగిపోతుంది. శృంగేరి శారదాపీఠం ఆస్థాన పండితులు, ప్రవచన నిధి, సనాతన ధర్మ సవ్యసాచి, డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి, గారిచే సాగిపోతున్న మహాభారత ప్రవచన జ్ఞాన యజ్ఞం ఎంతో అద్భుతంగా జరుగుతుంది. శాస్త్రి గారు మహాభారతం అంటే మనమే అని అందులోని పాత్రలన్నీ మన జీవితాలను ప్రభావితం చేస్తాయని, మంచిని ఆచరించి చెడును విడిచిపెట్టాలని అన్నారు. హృదయాలకు హత్తుకునే ఉదాహరణలతో ప్రవచన యజ్ఞం సాగిస్తున్నారు. ధర్మం పక్షాన గెలుపు ఉంటుందని మహాభారత కథ కూడా ఇదే చెప్తుందని, అన్నారు. వ్యసనం జీవితాలను నాశనం చేస్తుందని, మహాభారతంలో పాత్రలు రుజువు చేస్తున్నాయని, అన్నారు. ఈరోజు లక్కా గృహ దానం ఘట్టాలను శాస్త్రి గారు శ్రోతలకు



కళ్ళకు కట్టినట్టు వినిపించారు. ప్రవచనాలు జరుగుతున్నంత సేపు శ్రోతలు మంత్రముగ్ధులై వింటున్నారు. ప్రతిరోజు 1200 మంది దాకా అన్న ప్రసాదం స్వీకరిస్తున్నారు. సత్య సాయి సేవ సమితి జగిత్యాల సభ్యులు ప్రతిరోజు అన్న ప్రసాదములో సేవలందిస్తున్నారు. ఈనాటి కార్యక్రమంలో నిర్వాహకులు చెట్ల చంద్రశేఖర్, శీల శ్రీనివాస్, మార కైలాసం, కోటగిరి శ్రవణ్ కుమార్, బోనగిరి రామనారాయణ, ముసిపట్ల దేవేందర్, మార రాజేశం, నూనె కుమార్, ఎర్ర అశోక్, జిల్లా ప్రభాకర్, క్యాస శేఖర్, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు నిర్వహణపై ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:**



గ్రామపంచాయతీ రెండవ విడత డిసెంబర్ 14న జరగబోయే రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా స్థానిక ఎస్కెఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో ఎన్నికలను నిర్వహించే ప్రిసైడింగ్ అధికారులకు నిపుణలచే టి ఓ టి శిక్షణ మంగళవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు నిర్వహించడం జరిగింది ఈ శిక్షణా శిబిరాన్ని ఎలక్షన్ కమిషన్ నియమించిన రమేష్ అబ్జర్వర్ పరిశీలించడం జరిగింది వారి వెంట ఎంపీడీవో రమాదేవి ఎంపీవో రవిబాబు. ఎంఈఓ గంగాధర్ పర్యవేక్షకులు గంగాధర్ , ప్రభాకర్ పంచాయతీ కార్యదర్శులు, కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం రూరల్ పొలాస గ్రామానికి చెందిన ఆడేపూ లక్ష్మణ్, వంజరిపల్లి గ్రామానికి చెందిన ఆముధ రాజేశ్వర్ అనారోగ్యం తో బాధపడుతూ జగిత్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉండగా వారిని పరామర్శించి సంబంధిత వైద్యులను ఆరోగ్య పరిస్థితిని జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అడిగి తెలుసుకున్నారువెంట సుపెరిండెంట్ కృష్ణ మూర్తి, ఆర్ఎంఓ విజయ్ రెడ్డి, డా. శ్రీపతి, వైద్యులు తదితరులు ఉన్నారు.

## డిప్యూటీ డిఎంహెచ్ఓ డా.జైపాల్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన టిఎన్జీఓలు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

ఇటీవలే డిప్యూటీ డిఎంహెచ్ఓ గా పదోన్నతి పొందిన డా. ముస్కు జైపాల్ రెడ్డి ని టిఎన్జీఓ జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ట్రెసా జిల్లా అధ్యక్షులు ఎం.డి. వకీల్, టీజీవో కోశాధికారి గణేష్, మెడికల్ అండ్ హెల్త్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు ఎనుగంటి రాజేశం, కార్యదర్శి కుతుబుద్దీన్, టిఎన్జీఓ జిల్లా నాయకులు ఎండి. మహమూద్, రవీందర్, సుగుణాకర్, ఎఎంఓ సత్యనారాయణ, భువనేశ్వర్ శ్రీధర్ , శ్రీనివాస్ , శ్యాంసుందర్ , రాం కుమార్, శ్రీనివాస్, మురళీధర్, విక్రమ్, తిరుపతి, ఉద్యోగులు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త

## ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు

## అందేలా చూస్తా

**కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:**



గ్రామ అభివృద్ధి కోసంకృషి ఛేస్తానని, సర్పంచ్గా ఒక్కసారీ అవకాశం ఇవ్వాలని, పార్టీలకు అతీతంగా గ్రామన్ని అభివృద్ధి చేస్తానని, కత్తెర గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని మండలంలోని గంగారం గ్రామ సర్పంచ్ అభ్యర్థి నేదురు రోజా రమేష్(బద్రి)అన్నారు. సోమవారం గ్రామంలోని ప్రజల తో మమేకమై ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుస్తూ ఓట్లు అభ్యర్థిం చారు. ఈసందర్భంగా రమేష్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే విజయ రమణారావు మండల మాజీ మండల అధ్యక్షుడు గోపగాని సారయ్య గౌడ్ సహాయ సహకారాలతో గ్రామంలో కొన్ని సంవత్స రాల నుండి గ్రామాల్లో ఉన్న ప్రజలందరికీ అందుబాటులో ఉండి సేవలందిస్తున్నా నని గ్రామంలో పరిష్కారం కావాల్సి న సమస్యలు ఎన్నో ఉన్నాయ ని, వాటిని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించే దిశగా నడుస్తానని గ్రామంలోని పలు సంఘల నాయకులు, మహిళా సంఘాల, గ్రామస్తుల సలహాలు సహకారం తో ముందుకు సాగుతామని. గ్రామ అభివృద్ధి కోసం చేపట్టబోయే కార్యక్రమాలు. గ్రామ రహదారులు శుద్ధి చేసిన తాగునీటి సరఫరా, పేద కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ప్రయో జనాలు అందేలా చుడటం, యువతకు ఉపాధి అవకాశా లు, క్రీడా మోలిక వసతులు, పాఠశాల, అంగన్వాడీల అభివృద్ధి, మహిళల శ్రేయస్సు కోసం ప్రత్యేక చర్యలు, శాంతి భద్రత కమిటీల ఏర్పాటు. ప్రజల సమస్యలకు గళమెత్తే నాయకుడిగా ముందుటామన్నారు. గ్రామ ప్ర జల ఆశీస్సు లు, యువత సహకారాన్ని అందించి గెలిపి ంచాలని ప్రజలను కోరుతున్నారు.

## ఏకగ్రీవంగా ఎన్నికైన వార్డు సభ్యుడిని

## సన్మానించిన మాజీ మంత్రి

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల జిల్లా కేంద్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇందిరా భవన్ లో జగిత్యాల మండలం రూరల్ కల్లెడ గ్రామ 12 వ వార్డు మెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన అయిన జిల్లా ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ గాలి పెల్లి అభిని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి సన్మానించారు అనంతరం వార్డు సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా భారీ బొకేతో పలువురు ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి బండ శంకర్, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ అంకతి గంగాధర్, మాజీ ఎంపీటీసీ చందా రాధా కిషన్ రావు, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజులు సెలవులు మంజూరు చేయాలి

**టిజియుయస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు**



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెలలో నిర్వహిస్తున్న గ్రామ పంచాయితీ ఎన్నికలు మూడు విడతలలలో జరుగుతుందని చెప్పారు. ఈ మూడు విడతలలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్ర ఒత్తిడికి లోనయ్యే అవకాశం ఉందని తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం టి జి యు యస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు అన్నారు. మొదటి విడత ఎలక్షన్ 10,11 తేదీలలో ఎలక్షన్ డ్యూటీ చేసి వెంటనే 12 తరికున పాఠశాల విధులకు హాజరై తిరిగి రెండో విడత ఎలక్షన్ డ్యూటీ 13,14 తేదీలలో చేసి మరునాడు 15 తారీఖున పాఠశాల విధులకు హాజరై వెంటనే మూడో విడత ఎలక్షన్ డ్యూటీ 16,17 తేదీలలో పాల్గొనడం అంటే విరామం లేకుండా నిర్విరామంగా డ్యూటీ చేస్తున్నారని అన్నారు.

# గ్రామంలో అభివృద్ధి కేసీఆర్ పాలనలోనే జరిగింది..

హుజూరాబాద్ వార్త

### ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నేరవేర్చలేని కాంగ్రెస్ అభ్యర్థులకు ఎందుకు ఓటేయ్యాలి.. ::

### బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో మాయమాటలు చెప్పి ఒక్క హామీ కూడా నేరవేర్చలేదని, ఆ పార్టీ మద్దతు దారులను గ్రామపంచాయితీ ఎన్నికల్లో ఓడించి గుణపాఠం చెప్పాలని హుజూరాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. మంగళవారం హుజూరాబాద్ నియోజకవర్గంలోని కమలాపూర్ మండలం మర్రిపల్లిగూడెంలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కవిత తిరుపతికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో కౌశిక్‌రెడ్డికి ప్రజలు, మహిళలు, యువకులు డప్పుచప్పుల మధ్య నృత్యాలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో కాంగ్రెస్ నేతలు మీటింగ్ పెట్టి పెద్ద పెద్ద మాటలు చెబుతున్నారు. నేను వాస్తవాలు చెప్తాను.. రోడ్ వేసింది.. ప్రతి మోరి కట్టించింది... గ్రామపంచాయితీ కట్టించింది.. గుడి, యాదవ, గౌడ, రజక కులస్తులకు సంఘ భవనాలు, ఆరోగ్య కేంద్రం కట్టించింది కేసీఆర్ అని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్ల గడిచిన ఏం చేసారో..? తట్టెడు మట్టి తీసారా..? అని కౌశిక్‌రెడ్డి సూటిగా ప్రశ్నించారు. ప్రజలు ఆలోచించాలని పనులు చేసి ఓట్లు అడుగుతున్నామని, కాంగ్రెసన, బిజెపిలు ఏమి చేయలేదని ఘాటుగా విమర్శించారు. కేసిఆర్ పాలనలో రైతుబంధు, 24గంటల కరెంట్ అందించామని, యూరియా బస్తాలకు పదేళ్లలో కొరతలేదని, రైతులు ఏనాడు ఇబ్బంది పడలేదన్నారు. కాంగ్రెస్ వచ్చాక రైతులు పిండి బస్తాల కోసం నిలుచుంటున్నారని, రైతు చనిపోతే రైతు భీమా ఇచ్చి కేసిఆర్ ఆదుకున్నారని, రైతులు శ్రమించి పండించిన ప్రతి గిం కొనుగోలు చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు బోనస్ ఇస్తామని చెప్పి రైతులకు అందించలేదని, కేసిఆర్ కళ్యాణలక్ష్మి కింద లక్ష 116 అందించారని, న్యూట్రిషన్స్ కిట్స్, ఫ్రీగా డెలివరీ, మగబిడ్డ పుడితే 12వేలు, ఆడబిడ్డ పుడితే 13వేలు అందించిన ఘనత కేసిఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రతి మహిళకు 2500 ఇస్తామని చెప్పి మోసం చేసిందన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి ఉండేది హన్మకొండలో.. రేపు గెలిచాక కలవాలంటే హన్మకొండకు వెళ్లాలని, అదే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కవిత గ్రామంలో ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందన్నారు. కష్టం వస్తే అండగా ఉంటారని కౌశిక్‌రెడ్డి అన్నారు. అత్తగారు.. తల్లిగారు ఇక్కడే.. మీ నోట్లో నాలుకలా ఉంటారని, మీ ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలిచాను.. 85ప్లాట్లు పట్టాలు ఇచ్చి 20 ఏళ్ల పంచాయితీ పరిష్కరించాను. కవిత తిరుపతి గెలిచిన తర్వాత 50 డబుల్ బెడ్‌రూం ఇళ్లు కూడా ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గతంలో పోస్టాఫీసులో 400మందిని మోసం చేసి సర్పంచ్‌గా గెలిస్తే 4వేల మంది గ్రామస్తులను మోసం చేస్తారని కౌశిక్‌రెడ్డి అన్నారు. ఆయన వద్ద కనీసం ఒక్కరైన కూర్చొని మాట్లాడగలుగుతారా..? కవిత తిరుపతి గెలిస్తే.. కోరని పని చేస్తారు.. అని మోసపోతే గోసపడుతామని కేసిఆర్ ఆనాడే చెప్పారన్నారు. మిషన్ భగీరథ ద్వారా ఉచితంగా ఇంటింటికి నీళ్లు ఇస్తే.. ఇప్పుడు డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. సర్పంచ్‌గా కవిత తిరుపతి గెలిచాక మన ఊర్లో బొడ్రాయి పండుగ జరిపించుతానని, తాను గతంలో వీణవంకలో బోడ్రాయి పెట్టించానని, అందరు నాయకులు వస్తారు.. పోతారు.. అని కానీ తాను మాత్రం మాట తప్పనని.. మడమ తిప్పనని మర్రిపల్లిగూడెంకు వస్తే.. సొంత ఇంటికి వచ్చినట్లు ఉంటుందని ఆయన ఉద్వేగంగా అన్నారు. ప్రజలు మహిళలు స్థానిక ఎన్నికల్లో పొరపాటు చేస్తే.. ఇబ్బది పడుతారని యువకులు, ఓపెన్ జిమ్, రన్నింగ్ ట్రాక్ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించండి..

### అభివృద్ధికి నాంది పలకండి.. పనిచేసే వారికి పట్టం కట్టండి..

### అభివృద్ధికి దోహదపడండి.. కాంగ్రెస్ నేత ఒడితల ప్రణవ్

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పగ్గాలు చేపట్టి రెండు సంవత్సరాల ప్రజాపాలన దిగ్విజయంగా ముగించుకుని స్థానిక సంస్థల బలోపేతానికి ఎన్నికలు నిర్వహిస్తున్న ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లలో ప్రతి గ్రామానికి జరిగిన అభివృద్ధి, అర్హులైన పేదలకు లబ్ది దృష్టిలో పెట్టుకుని అభివృద్ధిలో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ పిలుపునిచ్చారు. మంగళవారం హుజూరాబాద్ నియోజకవర్గంలోని కమలాపూర్ మండలం భీంపల్లి, శనిగరం, మాదన్నపేట, లక్ష్మీపూర్, నేరేళ్ల, గునిపర్తి గ్రామల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచారంలో గ్రామల్లో ప్రజలు డప్పుచప్పుళ్లతో, మంగళహారతులతో కాంగ్రెస్ నేత ప్రణవ్‌కు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత ప్రణవ్ మాట్లాడుతూ ఎన్నికలు రాగానే ఆగం.. ఆగం కావొద్దని పనిచేసేవారు ఎవరు.. పనుల కోసం కష్టపడేవారు ఎవరు.. ఆలోచించాలని, గతంలో ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు ఓడిన, గెలిచిన ప్రజా సమస్యల కోసం, గ్రామాల అభివృద్ధి కోసం కష్టపడుతున్నామని, రాబోయే మూడు ఏళ్లే కాదు.. మరో పదేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపిస్తే మరింత ఉత్సాహంతో రెట్టింపు పనిచేస్తామని ఆయన ప్రజలకు అభివాదం చేసారు. గడిచిన రెండేళ్లలో చస్తా అని సెంటిమెంట్ డైలాగులు కొట్టి ఎమ్మెల్యేగా గెలిచిన కౌశిక్‌రెడ్డ తట్టెడు మట్టైన హుజూరాబాద్‌లో తీసాడా..? అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఎమ్మెల్యేనే ఏం చేయడం లేదు.. అతన బలపరిచన అభ్యర్థులు గెలిస్తే ఉపయోగం ఉంటుందా.. అని ఆయన అన్నారు. మరోవైపు ఈ ప్రాంతంలో



ఒక్కసారి ఓడిపోగానే పక్క ప్రాంతానికి వెళ్లిన నాయకులు రెండేళ్లలో ఏం అభివృద్ధికి సహకరించారో ప్రజలు గమనిస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు, 200యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రైతు భరోసా నిధులు, రుణమాఫీ, ఆరోగ్య శ్రీ 10లక్షలకు పెంపులాంటి పథకాలు ప్రజలకు అందజేసామని, ప్రజలకు ఎవి అందుతున్నాయో అవే చెప్పామని ఆయన అన్నారు. కమలాపూర్ మండలంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు. అనంతరం నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన తెలంగాణ తల్లి సొనియాగాంధీ అని, హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ అన్నారు. ఈ సందర్భంగా సొనియా గాంధీకి పుట్టిన రోజుల శుభాకాంక్షలు తెలిపారు. సొనియాగాంధీ ఆయురారోగ్యాలతో, సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు.



## మిల్లు అవకతవకలపై విచారణ జరపాలి..

### సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ డిమాండ్

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:

రైతుల నుంచి ధాన్యం సేకరించిన జమ్మికుంట సప్తగిరి మిల్లులో చేస్తున్న నిలువుదోపిడి, అవకతవకలపై ఉన్నతస్థాయిలో విచారణ జరపాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ డిమాండ్ చేసారు. మంగళవారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణ కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ధాన్యం కొనుగోళ్లలో భాగంగా రైతులు ద్వారా ఐకెపి కేంద్రాల నుండి సేకరించిన వడ్లను అలాట్‌మెంట్ చేసిన జమ్మికుంట సప్తగిరి మిల్లులో దోపిడికి పాల్పడుతూ మిల్లు వ్యాపారి



లబ్దిపొందుతున్నాడని ఆయన ఆరోపించారు. వారికి కేటాయించిన ఐకెపిల ద్వారా రైతుల నుండి సేకరించిన ధాన్యంలో తేమ, తాలు, తప్ప వంటి లోటుపాట్లను ఆసరాగా చేసుకుంటూ రైతులను తీవ్రంగా దోపిడి చేస్తున్నారన్నారు. మిల్లుకు కేటియించిన ధాన్యానికి, మిల్లు ద్వారా చేపించిన ట్రక్‌షీట్‌లో ఒక్కో రైతు నుండి 10, 20, 30 ఈ విధంగా క్వింటాళ్ల వ్యత్యాసం చూపించి మిల్లు వ్యాపారి భారీ దోపిడి చేస్తున్నారని, అటు ఐకెపి నిర్వాహకులు, ఇటు అధికారుల కనుసన్నల్లోనే దోపిడిక గురువుతున్నట్లు అనుమానాలు వ్యక్తం అవుతుందని శ్రీనివాస్ అన్నారు. ఐకెపి కేంద్రాలలో వడ్లు ఆరబోసి తేమ శాతం వచ్చిన తర్వాత జరిగిన కొనుగోళ్ల అనంతరం మిల్లులకు చేరవేసే దాక రైతులకు తిప్పలు తప్పడం లేదన్నారు. రోజుల తరబడి ఆరబోసి వానదేవుడిని ప్రార్థించుకున్న పంట విక్రయించుకున్న తర్వాత రైతుకు కనీస మద్దతు ధర దక్కడం కష్టసాధ్యంగా మారిందన్నారు. రైస్ మిల్లుల వ్యాపారులు ప్రభుత్వాన్ని, అధికారులను శాసించే విదంగా వ్యవహరించిన చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమన్నారు. గతంలో వడ్లను మరాడించి, ప్రభుత్వానికి ఇవ్వాల్సిన బియ్యాన్ని సకాలంలో ఇవ్వకున్న చర్యలు తీసుకోలేదని, కొట్లాది రూపాయలలో బ్యాంకు గ్యారంటీలు చెల్లిస్తూ రైతులను నిలువున దోపిడి చేస్తున్నారన్నారు. కొంద మంది అధికారులు సైతం మద్దతు ఇస్తున్నారని, మిల్లు యజమాని సరైన పుచ్చికత్తు ఇవ్వకపోయిన యదేచ్చగా దందా కొనసాగిస్తున్నారన్నారు. వందలాది మంది రైతుల వద్ద నుండి పెద్ద మొత్తంలో జరిగిన ఈ దోపిడిని రికవరీ చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు గజ్జి ఐలయ్య, రాంగోపాల్, సమ్మయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## మల్లన్నపల్లి గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు ఏకగ్రీవం..

వీణవంక, ప్రభాతవార్త:

హుజూరాబాద్ డివిజన్‌లోని వీణవంక మండలం మల్లన్నపల్లి గ్రామ సర్పంచ్ కలకొండ సరోజన మధుకర్ రెడ్డి ఏకగ్రీమయ్యారు. హుజూరాబాద్ డివిజన్‌లోని ఏకైక గ్రామ పంచాయితీగా మల్లన్నపల్లి నిలిచింది. సర్పంచ్‌తో పాటు ఐదు వార్డులు ఏకగ్రీవం కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కొత్తగా గ్రామ పంచాయితీ ఏర్పడగా రెండో సర్పంచ్‌గా సరోజన ఏకగ్రీవం కావడం విశేషం. ఈ సందర్భంగా సర్పంచ్ సరోజన మాట్లాడుతూ ప్రజల సహాకారంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మా ఊరి ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజల సహకారంతో గ్రామ అభివృద్ధికి తోడ్పాడుతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## పిల్లల రక్షణ చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098

చిగురుమామిడి, ప్రభాత వార్త: చిగురుమామిడి మండలం ముల్కనూర్ మోడల్ స్కూల్‌లో స్నేహిత ఫేస్ -2 కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సంపత్, మహిళా సాధికారిక కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ కవిత, సఖి కౌన్సిలర్ రేణుక హాజరయ్యారు. చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సంపత్ మాట్లాడుతూ పిల్లల రక్షణలో చైల్డ్



హెల్ప్ లైన్ నెంబర్ 1098 ఎంత ముఖ్యమో విద్యార్థులకు స్పష్టంగా వివరించారు. ఎవరైనా పిల్లలు ప్రమాదంలో ఉన్నా, వేధింపులకు గురైనా లేదా ఏ ఇబ్బంది వచ్చినా వెంటనే 1098 కి కాల్ చేయాలని, ఆ నెంబర్ 24 గంటలు అందుబాటులో ఉంటుందని చెప్పారు. అలాగే సోషల్ మీడియా వాడకంలో పిల్లలు ఎదుర్కొనే మోసాలు, మభ్యపెట్టే వ్యక్తులు, ఫేక్ అకౌంట్ల గురించి జాగ్రత్తలు సూచించారు. వ్యక్తిగత వివరాలను ఆన్‌లైన్‌లో పంచుకోవద్దని, తెలియని వ్యక్తుల మేసేజ్‌లు రిప్లై చేయకూడదని విద్యార్థులకు స్పష్టంగా అవగాహన కల్పించారు. జెండర్ స్పెషలిస్ట్ కవిత పోషకాహారం ప్రాముఖ్యత గురించి వివరించారు. రోజూ సరైన ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యం మెరుగవుతుందని, ముఖ్యంగా పెరుగుతున్న వయస్సులో పోషకాహారం తప్పనిసరి అని చెప్పారు. అలాగే చదువు ప్రాముఖ్యత, అమ్మాయిల-అబ్బాయిల సమాన హక్కులు, పాఠశాల హాజరు ప్రాముఖ్యత తదితర అంశాలపై విద్యార్థులతో మాట్లాడారు. రేణుక సఖి ఉమెన్ హెల్ప్ లైన్ గురించి వివరించారు. మహిళలు, బాలికలు ఏ సమస్యలో ఉన్నా 181 మహిళా హెల్ప్ లైన్ ద్వారా వెంటనే సహాయం అందుతుందని తెలిపారు. ఇంట్లో, పాఠశాలలో, సమాజంలో ఎవరికైనా వేధింపులు జరిగినా భయపడకుండా 181 సఖి హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని, అక్కడ చట్టపరమైన సహాయం, కౌన్సిలింగ్ సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్ ఉపాధ్యాయులు, విద్యార్థినిలు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలి..

### ఎల్ యం డి ఎస్ఐ శ్రీకాంత్

తిమ్మాపూర్, ప్రభాత వార్త : ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని ఎల్ఎండిఎస్ఐ శ్రీకాంత్ అన్నారు మంగళవారం మండలంలోని మాత్మ నగర్ రామకృష్ణ కాలనీ గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేశారు ఈ నెల 11న జరగనున్న పంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు,భయాందోళనకు గురికాకుండా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలు జరిగితే ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన చర్యలు తప్పవని హెచ్చరించారు కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



## పంచాయతీ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్ర సీపీ గౌస్ ఆలం....

### పోలీస్ కమిషనరేట్ పరిధిలో 19 సున్నితమైన పోలింగ్ కేంద్రాలు; అదనపు బలగాల మోహరింపు..

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి పటిష్ట భద్రతా చర్యలు చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు. ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన అనంతరం ఆయన ఎన్నికల బందోబస్తు ప్రణాళిక వివరాలను వెల్లడించారు. పటిష్ట భద్రతా ప్రణాళి

సున్నితమైన కేంద్రాలు: గత సంఘటనల ఆధారంగా, శాంతి భద్రతల సమస్యలు తలెత్తే అవకాశం ఉన్న పోలింగ్ కేంద్రాలను గుర్తించి, వాటిని సున్నితమైన/సమస్యాత్మక కేంద్రాలుగా వర్గీకరించారు. ఈ కేంద్రాలు కమిషనరేట్ పరిధిలోని మొత్తం పోలింగ్ కేంద్రాల్లో 19 శాతం వరకు ఉన్నాయని ఈ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరిస్తారు. ఈ ప్రాంతాల్లో ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షి ంచడానికి ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్ లేదా మైక్రో అబ్జర్వర్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో ఒక స్టాటిక్ పోలీసు పార్టీ, ప్రతి మార్గంలో ఒక రూట్ మొబైల్ పార్టీ ఉండేలా ప్రణాళిక రూపొందించారు.ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో ప్రతి మండలానికి ఒక ఏసీపీ స్థాయి అధికారిని ఇన్‌చార్జిగా నియమించి, వారి అధీనంలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ను కేటాయించారు. ఈ ఫోర్స్‌లో స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసులు పూర్తి స్థాయి రైట్ గేర్‌తో సిద్ధంగా ఉంటారు.

క్లస్టర్ పెట్రోలింగ్: కమిషనరేట్ పరిధిని మొత్తం 104 క్లస్టర్లుగా విభజించారు. ఎన్నికలు ప్రారంభం నాటి నుండి ఈ క్లస్టర్లలో ప్రివెంటివ్ పెట్రోలింగ్ నిర్వహించడానికి సిబ్బందిని కేటాయించారు.

ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో నిత్యం జరిగే పెట్రోలింగ్‌తో పాటు,



ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారులను అదనంగా రాత్రి గస్తీ కోసం కేటాయించారు.

శాంతి భద్రతలు, విశ్వాసాన్ని పెంచేందుకు ఫ్లాగ్ మార్చ్‌లను తప్పనిసరిగా నిర్వహించాలని సీపీ ఆదేశించారు. ఈ మార్చ్‌లలో ప్రజలు ఎటువంటి ప్రలోభాలకు, భయ భ్రాంతులకు లోను కాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని అవగాహన కల్పించారు.

ఎన్నికల నియమావళి అమలులో భాగంగా ఇప్పటివరకు అక్రమ మద్యం కేసులు 132 నమోదయ్యాయనిస్వాధీనం చేసుకున్న మద్యం విలువ ..10,71,150 ఉంటుందని తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘన కేసులు 06 నమోదు కాగా ..1,00,000/నగదు పట్టుబడినట్లు తెలిపారు.ఇప్పటివరకు పంచాయతీ ఎన్నికల్లో 05 సర్పంచులు, 387 వార్డు సభ్యులు ఏకగ్రీవమైనట్లు అధికారులు ప్రకటించినట్లు పేర్కొన్నారు...బుక్‌లెట్ విడుదఎన్నికల సందర్భంగా అధికారులు చేయవలసిన పనుల గురించి వివరాలు పొందుపరిచిన ఒక చిన్న హ్యాండ్‌బుక్‌లెట్‌ను తయారు చేసి అధికారులందరికీ అందజేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఉండేందుకు, కమిషనరేట్ పరిధిలోని రౌడీ షీటర్ల బైండోవర్‌లను పూర్తి చేసి, వారి కదలికలపై నిరంతరం నిఘా ఉంచేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేందుకు ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీసులకు పూర్తిగా సహకరించాలని సీపీ గౌష్ ఆలం కోరారు.

కరీంనగర్ వార్త

## కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించండి

### ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

తిమ్మాపూర్, ప్రభాత వార్త: గ్రామ అభివృద్ధితోపాటు ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు ముందుకు వచ్చిన ఎలుక రాజును సర్పంచ్ గా గెలిపించాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. మంగళవారం తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి ఎలుక రాజుతో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఎప్పుడూ పాత వారికే కాకుండా ప్రజా సేవ చేసేందుకు ముందుకు వచ్చే యువకులకు అవకాశం



ఇవ్వాలన్నారు. రాజును గెలిపిస్తే రేణికుంట సమగ్ర అభివృద్ధికి తోడ్పడతానని ఆయన హామీ ఇచ్చారు. ఇప్పటికే ఈ గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. గ్రామంలో రూ.6 లక్షలతో ఓపెన్ బావి నిర్మించామని, రూ.5.60 లక్షలతో స్కూల్ కాంపౌండ్ వాల్, రూ. 4 లక్షలతో వంట గది, రూ.3 లక్షలతో హైస్కూల్ ప్రత్యేక మరమ్మతులు చేయించామని, రూ. 50వేలతో హైస్కూల్ కు క్రీడా సామాగ్రి అందజేశామన్నారు. అంతే కాకుండా దాదాపు 30 లక్షలతో గ్రామంలో పలు చోట్ల సీసీ రోడ్ల నిర్మించామని, లక్షా 50వేలతో మంచినీటి పైప్ లైన్ వేశామన్నారు. అలాగే 19 మందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా కార్డుల్లో అదనపు పేర్లు చేర్పించిడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇంటి పథకం కింద 43 ఇండ్లు మంజూరు చేయగా, 36 ఇండ్లు వివిధ దశల్లో ప్రగతిలో ఉన్నట్లు ఆయన వివరించారు. కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచు, వార్డు సభ్యుల అభ్యర్థులను గెలిపించడం ద్వారా గ్రామాభివృద్ధికి దోహదపడాలని ఎమ్మెల్యే గ్రామస్తులను కోరారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి ఎలుక రాజు, పార్టీ నాయకులు శ్రీగిరి రంగారావు,గోపు మల్లారెడ్డి,తమ్మనవేణి రాములు యాదవ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, బోయిని సంపత్ కుమార్, బోనాల కరుణాకర్, వార్డు అభ్యర్థులు,నాయకులు తమ్మనవేణి స్వప్న,కుంబం లక్ష్మి, బి.రాజమణి, బామండ్ల సంపత్, బి. కవిత, జె.సునీల్ రెడ్డి, ఎలుక మహేశ్, బి.తిరుపతి, కుంబం అశోక్, ల్యాగల మల్లారెడ్డి,పోతుగంటి భారతి, పూదరి విజయ, బోయిని రేణుక, నరహరి గోపాల్ రెడ్డి, ఎలుక శ్రీధర్, కోడి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ, అనాథ చిన్నారులను కంటికి రెప్పలా చూసుకోవాలి

### -జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్

భద్రాచలం,ప్రభాతవార్త : పెంచి పోషించలేక అనాధగా వదిలేసిన చిన్నపిల్లలను, అంగవైకల్యం ఉన్న చెవిటి, మూగవారు ఉన్నా వారికి భద్రాచలంలోని శిశు గృహ అనాథ పిల్లల ఆశ్రమంలో వారికి అన్ని సౌకర్యాలు కల్పించి కంటికి రెప్పల చూసుకొని తల్లిదండ్రుల వలె లాలించి వారిని పెంచి పెద్ద చేయవలసిన బాధ్యత శిశు గృహ నిర్వాహకులపై ఉందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు.మంగళవారం భద్రాచలంలోని శిశు గృహ అనాథ పిల్లల ఆశ్రమాన్ని ఆయన సందర్శించారు. ఆశ్రమంలోని పరిసరాలను పిల్లలకు అందుతున్న ఏర్పాట్ల గురించి సంబంధిత నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాధ పిల్లలను పెంచి పోషించడానికి సౌకర్యాలు కల్పిస్తామని, చిన్నారుల కదలికలు వారి ఆరోగ్య స్థితిగతులు మరియు వయసుకు తగ్గ బరువు ఉండేలా చూసుకోవాలని, ఎవరైనా పసిపాపలు రక్తహీనత కలగకుండా మంచి పౌష్టికారమైన న్యూట్రిషన్ ఫుడ్ అందించాలని అన్నారు. అనాధ ఆశ్రమంలో చేరే పిల్లలకు వారు అనాధలం అన్న ఆలోచన వారి మనసులో రాకుండా ఇక్కడ పనిచేస్తున్న సిబ్బంది వారికి ప్రేమానురాగాలు చూపించాలని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఎక్కడైనా రోడ్లమీద తిరుగుతున్న అనాధ పిల్లలను, రైల్వే స్టేషన్లో కానీ బస్టాండ్ లో కానీ, నిర్మానుష్యమైన ప్రదేశాలలో కానీ అనాధ శిశువులు ఉన్నట్లు సమాచారం అందితే సంబంధిత అధికారులు తప్పనిసరిగా అనాధ పిల్లల ఆశ్రమంలో చేర్పించాలని అన్నారు. అనాధాశ్రమంలో చేర్పించినంతమాత్రాన వారి బాధ్యత తీరలేదని వారికి ఇక్కడ అన్ని సౌకర్యాలు అందుతున్నది లేనిది అప్పుడప్పుడు సంబంధిత అధికారులు గమనిస్తూ ఉండాలని అన్నారు.

# 1064 టోల్ ఫ్రీ నెంబర్‌తో అవినీతికి అడ్డుకట్ట

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-వారోత్సవాలు పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్**



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

1064 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయడం ద్వారా ప్రభుత్వ కార్యాలయాలు అవినీతికి అడ్డుకట్ట వేయవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని ఆవరణలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి అవినీతి నిరోధక దినోత్సవం ను పురస్కరించుకొని విజిలెన్స్ వారోత్సవాలు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఉద్యోగులు, అధికారులు తమ విధి నిర్వహణలో జాగ్రత్తగా ఉంటూ బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు. మనమంతా నిబద్ధతతో పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని కలెక్టర్ సూచించారు. అవినీతి అక్రమాల నిర్మూలనలో అందరూ భాగస్వామ్యం కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ కార్యాలయంలో ప్రజలను ఎవరైనా లంచం ఇవ్వమని వేధిస్తే 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, ప్రభుత్వ అధికారులతో పని చేయించుకోవడం ప్రజల హక్కు, ఆ హక్కును లంచం తో కొనవద్దని, ఎట్టి పరిస్థితుల్లో ఎవరికి ఏ పని కోసం ఒక రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ప్రజలకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, ఆదరణను జీర్ణించుకోలేకనే ఆరోపణలు, విమర్శలు

యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇరికి మహేష్

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో జరుగుతున్న అభివృద్ధి, మంత్రి శ్రీధర్‌బాబుకు రోజు రోజుకు పెరుగుతున్న జనాధారణను జీర్ణించుకోలేకనే మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అసత్యపు ఆరోపణలు, విమర్శలు చేస్తున్నారని యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇరికి మహేష్ అన్నారు. మంగళవారం ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంథనిలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మాట్లాడుతూ మంత్రిగా శ్రీధర్‌బాబు విఫలమయ్యారని అనడాన్ని తీవ్రంగా ఖండించారు. ఉద్యోగాల విషయంలో వాస్తవాలను వక్రీకరించి మాట్లాడుతున్నారన్నారు. గత రెండేళ్లలో రాష్ట్రంలోని నిరుద్యోగుల జీవితాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వెలుగులు నింపిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత భర్తీ చేసిన ఉద్యోగాలు 61,379 అని, దానిలో 8,632 సర్టిఫికెట్ వెరిఫికేషన్ జరుగుతుందని, దీంతో కలిపి మొత్తం 70,011 ఉద్యోగం ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదని, ఈ విషయాన్ని మాజీ ఎమ్మెల్యే గుర్తించాలన్నారు. మంథని నియోజకవర్గానికి జెఎన్‌టియు ఉద్యానవన యూనివర్సిటీని, ప్రతి మండల కేంద్రంలో జూనియర్ కాలేజీని తీసుకు వచ్చిన చరిత్ర మంత్రి శ్రీధర్‌బాబుదేనని అన్నారు. యుపిఎస్‌సి తరహాలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళన చేసిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. వార్షిక జాబ్ క్యాలెండర్ కోసం ప్రయత్నం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇండస్ట్రీస్ మంత్రిగా లక్షల కోట్ల రూపాయలు తెలంగాణ రాష్ట్రానికి తీసుకువచ్చారని అన్నారు. ఎంఎస్ఎంఈ పాలసీ రూపకల్పన చేసిన చరిత్ర మంత్రి శ్రీధర్‌బాబుదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మారెల్లి రాజిరెడ్డి, కాలనీ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేష్, మల్లారెడ్డి తిరుపతి రెడ్డి, అనుమ రాములు, మార్కరాజు, తడబోయిన సాగర్, ఐఎన్‌టియుసి నాయకులు దశరథం గౌడ్, పట్టణ ఉపాధ్యక్షుడు సారయ్య నాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మోత్కూ అవినాష్, మీర్జా అప్సర్, యువజన కాంగ్రెస్ నాయకులు బాదే ధోని, పూజారి రాకేష్, ప్రశాంత్ గౌడ్, బాదే తేజ, బోర్లు సంపత్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

జూలపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ఆదేశాల మేరకు మంగళవారం జూలపల్లి మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు మానుమండ్ల శ్రీనివాస్, మాజీ ప్రధాన కార్యదర్శి కోరెపు సంపత్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రదాత తల్లి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి జూలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొమ్ము పోషాలు, బీసీ సెల్ మండల అధ్యక్షులు బండి స్వామి, సీనియర్ నాయకులు అమరగాని లింగయ్య గౌడ్, చిదురు శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ గంగిపెల్లి చుక్కయ్య, రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షులు సిరికొండ కొమురయ్య, సోషల్ మీడియా మండల అధ్యక్షులు కొప్పుల శ్రవణ్, అమరగాని సాయి గౌడ్, పల్నాటి రవి, ముమ్మడి రవి, నేరువాట్ల తేజు రాజు, నెరువట్ల దుర్గయ్య, మొగురం మల్లేశం, మల్లారపు మల్లేశం, ఐరుగురాళ్ల ప్రభాకర్, బద్రి పోరండ్ల పాల్గొన్నారు.



# కాంట్రాక్టర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 2 ఏరియాకు చెందిన సివిల్ కాంట్రాక్టర్ రాయినేని రాజు ఇటీవల మృతి చెందారు. మృతి చెందిన కాంట్రాక్టర్ కుటుంబానికి తోటి కాంట్రాక్టర్లు అండగా నిలిచారు. అందరూ కలిసి జమా చేసిన రూ.5లక్షలను మృతి చెందిన కాంట్రాక్టర్ రాయినేని రాజు కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్లు జి.మహేందర్ రెడ్డి, తన్నీరు రమేష్, బత్తిని శ్రీనివాస్, ఆంకాళ శ్రీనివాస్, శ్రీరాముల సత్యనారాయణ, గురజాల మహేందర్, బత్తిని శరత్, గుంటి అశోక్, కూర శ్రీనివాస్ తదితరులున్నారు.



# పెద్దపల్లి వార్త



## సిద్దిపేటలో దళిత విద్యార్థినికి ఆర్థిక చేయూత

**-వీ.హెచ్.ఆర్ ఫౌండేషన్ నుంచి రూ.1.50 లక్షల సాయం**

గోదావరిఖని ,ప్రభాతవార్త:



సురభి మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీట్ సాధించిన దళిత విద్యార్థిని సౌజన్యకు కాలేజీ ఫీజుల కోసం వీ.హెచ్.ఆర్ ఫౌండేషన్ నుంచి రూ.1.50 లక్షల ఆర్థిక సాయం అందించారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ అగ్ర నాయకుడు, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు సమక్షంలో మంగళవారం చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ రావు విద్యార్థిని సౌజన్యను అభినందిస్తూ.. భవిష్యత్తులో ఏ అవసరం వచ్చినా సిద్దిపేటలోని నా కార్యాలయాన్ని సంప్రదించండని సూచించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ డా. ఎర్రోళ్ల శ్రీనివాస్, సీనియర్ నాయకుడు అభిలాష్. రంగినేని తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలో విశిష్ట కృషికి దుర్గం నగేష్‌కు గౌరవ డాక్టరేట్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



సామాజిక సేవలో విశిష్ట కృషికి సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకుడు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ దుర్గం నగేష్‌కు గౌరవ డాక్టరేట్ దక్కింది. సామాజిక సేవ రంగంలో చేస్తున్న వినూత్న సేవా కార్యక్రమాలను గుర్తిస్తూ అమెరికా గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ ఆయనకు ఈ అవార్డు ప్రకటించింది. ఈ నెల 13న చెన్నైలో జరుగనున్న గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వార్షిక కాన్వొకేషన్‌లో నగేష్‌కు డాక్టరేట్‌ను ప్రదానం చేయనున్నట్లు వ్యవస్థాపకుడు డాక్టర్ పి.మా న్యువెల్ తెలిపారు. ఈ గౌరవం వ్యక్తిగత విజయమేమీ కాదని, సమాజ మార్పు కోసం కృషి చేస్తున్న సేవా వర్గాలందరికీ వచ్చిన గుర్తింపని, ఇది నా బాధ్యతను మరింత పెంచుతోందని నగేష్ పేర్కొన్నారు.

## గ్లోబల్ సమ్మిట్‌లో.. ప్రత్యేక ఆకర్షణగా సిరిసిల్ల చీర

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:



తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో నల్లా విజయ్ ప్రత్యేకంగా ప్రదర్శించిన అగ్గిపెట్టె లో ఇమిడి పోయే సిరిసిల్ల చీర ప్రత్యేక ఆకర్షణగా నిలి చింది. హ్యాండ్లూమ్స్, టెక్స్టైల్, హ్యాండీ క్రాఫ్ట్ శాఖ ఆధ్వర్యంలో నిర్వ హించిన మేళా లో విజయ్ ఈ చీరను ప్రదర్శించగా సమ్మిట్ లో పాల్గొన్న వ్యాపార వేత్తలు ఆసక్తి గా తిలకించారు. చీర వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# 61వ సారి రక్తదానం చేసిన యువకుడు

**-అభినందనల వెల్లువ**

గోదావరిఖని, ప్రభాతవార్త:

మానవతకు మారుపేరుగా నిలిచేలా 61వ సారి రక్తదానం చేసి మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నాడు స్థానిక యువకుడు కొండపర్తి నరహరి. తరచూ రక్తదానంతో ప్రాణాలు కాపాడుతున్న అతడిని స్నేహితులు, పరిచయస్తులు అభినందించారు. రక్తదానం చేసిన వెంటనే అతని గృహంలోకి చేరుకుని పలువురు శుభాకాంక్షలు తెలిపారు. నిరంతరం రక్తదానంతో ముందుండటం యువతకు ఆదర్శమని ప్రశంసించారు. సేవలో ఎప్పుడూ ముందుంటానని, అవసరమైనపుడు ఎవరికైనా రక్తం అందించడానికి సిద్ధంగా ఉంటానని ఆయన తెలిపాడు. స్థానికులు కూడా ఈ సేవాభావాన్ని అభినందిస్తూ అతని సంకల్పాన్ని కొనియాడారు.



# రైతులను మోసం చేస్తున్న రైస్ మిల్లర్లను అరెస్టు చేయాలి

**బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి**

**చొప్పదండి ప్రభాతవార్త,**

చొప్పదండి , మానకొండూరులోని కొందరు రైస్ మిల్లర్లు క్వింటాల్కు 5 కేజీల తరుగు ధాన్యం ఇస్తూ 41 కి బదులు 43 కేజీల బ్యాగు తూకం వేస్తున్నప్పటికీ లారీకి పది క్వింటాళ్ల అదనంగా డిమాండ్ చేస్తూ ధాన్యం దిగుమతి చేసుకోవడం లేదని జిల్లా కలెక్టర్ తక్షణం స్పందించి సదరు రైస్ మిల్లులను బ్లాక్లిస్టు చేయడంతో పాటు మిల్లర్ల గోదాములలోని బ్యాగులను తనిఖీ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు వార్త దిన పత్రికలో మంగళవారం తరుగు పేరుతో నిలువు దోపిడి అని శీర్షికల వచ్చిన కథనానికి ఆయన స్పందించి అధికారులకు ఫిర్యాదు చేశారుబిజెపి చొప్పదండి పట్టణ అధ్యక్షుడు చిల్లా శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో చొప్పదండి తాసిల్దార్ కార్యాలయంలో బీజేపీ నాయకులతో కలసి చొప్పదండి మాజీ ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ సివిల్ సప్లైస్ అధికారులు రైస్ మిల్లర్ల తో కుమ్మక్కవడం వల్లనే రైస్ మిల్లర్లు రైతులను , కొనుగోలు కేంద్రాల నిర్వహకులను ఖాతారు చేయడం లేదని జిల్లాలో అదనపు తూకం వేస్తూ తరుగు పేరుతో దోపిడీ చేస్తున్న ఏ ఒక్క రైస్ మిల్లర్ పై సివిల్ సప్లై అధికారులు చర్య తీసుకున్న దాఖలా లేకపోవడమే ఎందుకు నిదర్శనమని కృష్ణారెడ్డి ఆరోపించారు. గత పది



రోజులుగా చొప్పదండి మండలం నుంచి కొన్ని రైస్ మిల్లులకు వెళ్తున్న ధాన్యంపై రైస్ మిల్లర్లు తరచూ పేజీలు పెడుతున్న అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఇటీవల రైతులు ధర్నా చేసినప్పటికి అధికారులు ఎందుకు చోద్యం చూస్తున్నారో జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రజలకు వివరించాలని ఆయన డిమాండ్ చేశారు ఇప్పటికైనా రైస్ మిల్లర్ల దోపిడీ అరికట్టకపోతే రైతుల ప్రత్యక్ష ఆందోళనలు ఎదుర్కోవాల్సి ఉంటుందని సింగిరెడ్డి కృష్ణారెడ్డి హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, బిజెపి మాజీ మండల అధ్యక్షులు బత్తిని ప్రశాంత్ గౌడ్, చల్లా అనూష్ పటేల్, గుండేటి శివ, వడ్లూరి సుధాకర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు

## చొప్పదండి వార్త



## పాఠశాలలకు రెండు రోజులు సెలవులు

**చొప్పదండి ప్రభాతవార్త,**

చొప్పదండి మండలంలోని ఎన్నికలు నిర్వహించే గ్రామాలలో పోలింగ్ బూత్ లు ఉన్న పాఠశాలలకు రెండు రోజులు ప్రభుత్వం సెలవులు ప్రకటించిందని మండల విద్యాధికారి పి మోహన్ తెలిపారు చొప్పదండి పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి బాలుర ఉన్నత పాఠశాల కు సెలవు ఉందని పట్టణంలోని మిగతా పాఠశాలలు యధావిధిగా కొనసాగుతాయని తెలిపారు మండలంలోని పలు గ్రామాలలో మొదటి విడత సర్పంచ్ ఎన్నికలు ఉండడంతో ప్రభుత్వ పాఠశాలలో పోలింగ్ బూతులను ఏర్పాటు చేసిన భూతులలో మాత్రమే సెలవులు వర్తిస్తాయని తెలిపారు

## అబాకస్ లో రాష్ట్రస్థాయికి ఎంపికైన సరస్వతి పాఠశాల విద్యార్థులు

**రామడుగు ప్రభాతవార్త,**



కరీంనగర్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన అబాకస్ జిల్లా స్థాయి పోటీల్లో రామడుగు మండల పరిధిలోని వెలిచాల గ్రామంలోని సరస్వతి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ తెలిపారు. స్టార్ జూనియర్ లెవల్-1లో చిమ్మళ్ల మనస్విని ఫస్ట్ ప్రైజ్, స్టార్ జూనియర్ లెవల్-3లో దైవాల విశ్వజిత్ ఫస్ట్ ప్రైజ్, జూనియర్ లెవల్-3, విజ్వలైజేషన్లో మేకల భవిష్య ఫస్ట్ప్రైజ్, ఈగ కృత్విక, వేముల మనస్విని కన్సోలేషన్ బహుమతులు సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. అబాకస్ పోటీల్లో తమ స్కూల్ విద్యార్థులు పాల్గొని రాష్ట్రస్థాయికి సెలెక్ట్ అవడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అబాకస్ టీచర్స్ సునంద, శిరీష, గీతలను అభినందించారు. కార్యక్రమంలో స్కూల్ కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం, ప్రైమరీ ఇంచార్జి కంకణాల భూమయ్య పాల్గొన్నారు.

## జ్ఞాన సరస్వతి ఆలయంలో అక్షర విద్యార్థుల పూజలు



**రామడుగు ప్రభాతవార్త,** మండల పరిధిలోని గోపాల్ రావు పేట గ్రామంలోని అక్షర ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు ఈ మేరకు డిసెంబర్ 13న జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష ఉండడంతో అమ్మవారి ఆశీర్వచనం కోసం జ్ఞాన సరస్వతి ఆలయంలో నవోదయ ప్రవేశ పరీక్ష రాస్తున్న విద్యార్థులకు పూజా కార్యక్రమాలను నిర్వహించారు జ్ఞాన సరస్వతి ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్ విద్యార్థులకు పూజా కార్యక్రమాలను నిర్వహించి ఆశీర్వచనాలను అందజేశారు ఈ కార్యక్రమంలో అక్షయ పాఠశాల కరస్పాండెంట్ మునీందర్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

## రుక్మాపూర్ పాఠశాలలో స్నేహిత


**చొప్పదండి ప్రభాతవార్త,**




మండల పరిధిలోని రుక్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు జి శ్రీవాణి అధ్యక్షతన స్నేహిత 2.0 ఆహ్వాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో బాలబాలికల భద్రత ఆరోగ్యము వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత మహిళా సాధికారికత సేవ ,గుడ్ టచ్ బ్యాడ్ టచ్ విద్యార్థులకు ఉండే సమస్యలు గ్రీవెన్స్ బాక్స్ హ్యూమన్ ట్రాఫికింగ్,త్రో ఆన్లైన్ ,సెక్సువల్ అబ్యూజ్ గురించి తెలిపారు. లీగల్ అడ్వైజర్ రాజు మాట్లాడుతూ ఆన్లైన్ మోసాలు ట్రాఫికింగ్, మాదకద్రవ్యాలు తీసుకోవడం వలన కలిగే సమస్యల గురించి వివరిస్తూ వాటికి దూరంగా ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో డి సి పి ఓ పర్వీన్ పిడి డాక్టర్ మస్రత్ ,ఐసిడిఎస్ కవిత , సిడబ్ల్యుపిఎస్ సూపర్వైజర్ సంతోషిని అంగన్వాడి టీచర్ లావణ్య, పాఠశాల ఉపాధ్యాయులు శారద , బండి పల్లి మల్లికార్జున్ జూనియర్ అసిస్టెంట్ ఉదయ్ సిఆర్పి సురేందర్ తదితరులుపాల్గొన్నారు

## మద్యం దుకాణాలు బంద్

**చొప్పదండి ప్రభాతవార్త,**



మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా సర్పంచ్ ఎన్నికలు ఈనెల 11న నిర్వహించడంతో ఎన్నికల నిబంధనల మేరకు ఎక్సైజ్ శాఖ ఆదేశాలతో మద్యం దుకాణాలను మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు బంద్ చేయించారు ఈ మేరకు కరీంనగర్ ఎక్సైజ్ రూరల్ సిఐ అశోక్ కుమార్ చొప్పదండి పట్టణంలోని మూడు వైన్సులతో పాటు బార్ అండ్ రెస్టారెంట్లు ఆర్నకొండ రుక్మాపూర్ గ్రామాలలోని వైన్సులను సందర్శించి బంద్ చేయించారు ఎన్నికల నిబంధనలను ఎవరు ఉల్లంఘించిన కఠిన చర్య లు తప్పవని హెచ్చరించారు

## కొండగట్టు అంజన్న క్షేత్రంలో భక్తుల సందడి

**మల్యాల, ప్రభాత వార్త**



ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ అంజనేయ స్వామి వారి ఆలయంలో మంగళ ారం వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చి శ్రీ స్వామివారిని దర్శించు కున్నారు, ఈ సందర్భంగా, ఆలయంలో శ్రీ స్వామివారిని దర్శించుకుని తమ కోరికలు నెరవేరాలని ముడుపులు కూడా కట్టారు, అంతగాకుండా, ఆలయంలోని అనుబంధ క్షేత్రాలలో కూడా వారు దర్శించుకున్నారు, ఇదిలా ఉండగా,, ఆల్ ఇండియా మైనింగ్ రిస్కు ఫస్ట్ ఎయిడ్ కాంపిటేషన్ 2025 లో పాల్గొన్న టీం కూడా కొండగట్టుకు వచ్చి ఆంజనేయ స్వామి వారి ఆలయంలో దర్శనం చేసుకున్నారు, జగిత్యాల డిఎస్పి రఘుచందర్ టీం సభ్యులకు అభినందనలు తెలిపారు, కార్యక్రమంలో కొండగట్టు పోలీస్ అవుట్ పోస్ట్ ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ పాల్గొన్నారు

## ఎన్నికల దృష్ట్యా పోలీసుల విస్తృత తనిఖీలు

**మల్యాల, ప్రభాత వార్త**



పంచాయతీ ఎన్నికలు దృష్ట్యా మల్యాల మండలంలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు, ఈ మేరకు దొంగలమర్రి వద్ద చెక్ ను ఏర్పాటు చేసి కరీంనగర్ జగిత్యాల ప్రధాన మార్గంతో పాటు కొడిమ్యాల, మల్యాల మండలాల పరిధిలో వాహనాలను విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు, ఈ సందర్భంగా ప్రతి వాహనాన్ని ఆపి క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు, మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ మాట్లాడుతూ, ఎన్నికల నియమావళి మేరకు వాహనాలను తనిఖీ చేసినప్పుడు 50 వేల నగదుకు సొమ్ము ఉంటే సీజ్ చేయడం జరుగుతుందని, లేకుంటే తగిన ఆధారాలు చూపాలన్నారు, అంతేకాకుండా ఎవరైనా ఎలక్షన్ కోడ్ ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు, అక్రమంగా డబ్బు, మద్యం తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు,

# అక్రమ నగదు,మద్యం రవాణాను సమర్థవంతంగా అరికట్టాలి

### -రుద్రంగి మానాల చెక్ పోస్ట్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

రుద్రంగి ప్రభాతవార్త:

రుద్రంగి పోలీస్ స్టేషన్ పరిధిలోని మానాల క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టను జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఆకస్మిక తనిఖీ చేశారు.చెక్ పోస్ట్ నందు అధికారులు,సిబ్బంది నిర్వహిస్తున్న వాహన తనిఖీలను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ చెక్ పోస్ట్ వద్ద పనిచేసే అధికారులు, సిబ్బందికి ఎస్పీ పలు సూచనలు చేశారు.చెక్ పోస్ట్ వద్ద విధులలో ఉన్న అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి.ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి వివరాలను నమోదు చేసుకోవాలని అన్నారు.పోలింగ్ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉంటూ ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా జరిగే నగదు,మద్యం వంటి అక్రమ రవాణాను అరికట్టాలని



అన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రక్రియ మొత్తం సజావుగా జరిగేలా అధికారులు భాద్యతగా వ్యవహారించాలని అన్నారు.జిల్లా ప్రజలందరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేలా పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లను పూర్తిచేసినట్లు ఎస్పీ వెల్లడించారు.ఈకార్యక్రమంలో చందుర్తి సి.ఐ వెంకటేశ్వర్లు,ఎస్.ఐ శ్రీనివాస్,చెక్ పోస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# వేములవాడలో ఘనంగా విజయ్ దివాస్ వేడుకలు

### తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:

వేములవాడ పట్టణ బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో విజయ్ దివాస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వేములవాడ తెలంగాణ చౌక్ లోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకాన్ని నిర్వహించారు డిసెంబర్ 9 చరిత్రలో నిలిచిపోయే రోజనీ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో కీలక మలుపు తిరిగిన రోజుగా గుర్తుచేస్తూ విజయ్ దివాస్ఖిగా నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ సినియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి,నిమ్మశెట్టి విజయ్,రామతీర్థపు రాజు లు మాట్లాడుతూ కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు తలొగ్గి, కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించిన రోజే డిసెంబర్ 9 అని నాయకులు గుర్తుచేశారు.ఆరోజున తెలంగాణ ప్రజలు రోడ్లపైకి వచ్చి బాణసంచాలు కాల్చుతూ సంబరాలు జరుపుకున్నారనీ తెలియజేశారు.కేసీఆర్ 11 రోజుల దీక్ష ఫలించిన డిసెంబర్ 9ని విజయం సాధించిన రోజుగా.. ఆందుకే



ఖివిజయ్ దివాస్ఖి పేరుతో పండుగలా జరుపుకున్నామని ఆన్నారు. ఆనాడు కెసిఆర్ తెలంగాణ కోసం చేసిన త్యాగాన్ని గుర్తుచేస్తూ, ప్రత్యేక రాష్ట్ర ప్రకటన సిద్ధించిన రోజు విజయ సూచికగా భావిస్తూ పింకు బెలూన్ లు గాలిలో ఏగరేశారు.తదనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగంలో ఆర్టికల్ 3ని పొందుపర్చడం వలనే పార్లమెంట్ లో బిల్లు ఆమోదించి నేడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఆయనను స్మరిస్తూ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిరాజన్న భక్తులకు, యాచకులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# శభాష్ పోలీస్

### - సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్

వేములవాడ, ప్రభాతవార్త:



రోడ్డుపై నిల్చుని ఉన్న వ్యక్తి ఒక్కసారిగా కుప్ప కూలి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. అక్కడే విధులు నిర్వహిస్తున్న ఎఆర్ పోలీసులు సిపిఆర్ చేసి ప్రాణాలు పోసిన ఘటన వేములవాడ తిప్పాపూర్ బస్టాండ్ వద్ద మంగళవారం సాయంత్రం జరిగింది. వివరాల్లోకి వెళ్తే వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపల్లి గ్రామానికి చెందిన రమేష్ అనే వ్యక్తి గుండె పోటుతో తిప్పాపూర్ బస్టాండ్ వద్ద కుప్పకూలిపోయాడు. ఎఆర్ పోలీసులు గంగరాజు శ్రీనివాస్‌లు సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడారు. అనంతరం చికిత్స కోసం అంబులెన్స్‌లో ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఎంతో సమయ స్ఫూర్తితో వ్యవహరించి నిండు ప్రాణాలను కాపాడిన పోలీసులను జిల్లా ఎస్పీతోపాటు పలువురు అభినందించారు.

# రాజన్న భీమన్న హుండీ ఆదాయం కోటి 29లక్షల 27వేలు

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం శ్రీ భీమేశ్వ రాలయంలో రాజన్న భీమన్న ఆలయ హుండీ ఆదాయాన్ని మంగళవారం లెక్కించారు. కోటి 29లక్షల 27వేలు ఆదాయం వచ్చిందని ఆలయ ఈఓ ఎల్.రమాదేవి తెలిపారు. బంగారం, వెండి, మిశ్రమ బంగారం 60 గ్రాముల 500 మిల్లీ గ్రాములు, మిశ్రమ వెండి 3కిలోల 800 గ్రాములు వచ్చిందని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ఎసీ కార్యాలయ పరిశీలకులు రాజమౌళి, ఏఈఓలు, పర్యవేక్షకులు, ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు. ఎస్పిఎఫ్, హోంగార్డు సిబ్బంది భద్రతా ఏర్పాట్లు చూశారు.

# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

ప్రభాతవార్త కోనరావుపేట:



కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆనాడు సోనియా గాంధీ తెలంగాణ ను ఇస్తే బిఆర్ఎస్ పార్టీ పాలనలో అప్పుల కుప్పలాగా మార్చారన్నారు. మళ్ళీ రాష్ట ప్రజలుఆలోచించి కాంగ్రెస్ పార్టీ కి పట్టం కట్టారని అలాగే స్థానిక ఎన్నికలో కూడా కాంగ్రెస్ పార్టీ అధ్యర్థులనూ గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గొట్టే రుక్మిణి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మాందాల లింబయ్య. ప్రభాకర్ రెడ్డి. సింగల్ విండో డైరెక్టర్ రమేష్ రెడ్డి యూత్ నాయకులు బండి ప్రభాకర్ మాజీ ఎంపీటీసీ దేవరకొండ నరసింహా చారి తోట మల్లేశం తదితరులు పాల్గొన్నారు

# కొనుగోలు జాప్యం.. లారీల తో శాపం..

ప్రభాతవార్త కోనరావుపేట

ఆరుగళ్ల శ్రమించే రైతన్నకు అన్ని కష్టాలే కొనుగోలు కేంద్రంలో దాన్యం కుప్పలు పోసి చాలా రోజులు అవుతున్న అధికారులు నత్త నడకన కొనుగోలు చేస్తున్నారని రైతులు వాపోతున్నారు కోనరావుపేట మరిమడ్ల గ్రామాలలోని ఐకెపి కొనుగోలు కేంద్రల లో దాన్యం నిల్వలు పేరుకుపోయాయి తూకం వేసిన ధాన్యం కూడా నిల్వలు ఉన్నాయి లారీల కొరతతోనే ధాన్యం నిల్వ ఉన్నదని కొనుగోలు కేంద్ర నిర్వాహకులు చెప్తున్నారు తూకం వేసిన ధాన్యం మిల్లులకు పంపిస్తే తూకంలో తక్కువ వస్తుంది అని రైతులు ఆందోళన చెందుతున్నారు లారీల కొరతతోనే ధాన్యం నిల్వలుఉంటున్నాయని రైతులు వాపోతున్నారు ఈ విషయమై పై అధికారి దృష్టికి తీసుకెళ్లినా కూడా సమస్య పరిష్కారం పోవడం లేదంటూ కొనుగోలు కేంద్ర నిర్వాహకులుతె





# వేములవాడ వార్త

### ఘనంగా వేములవాడలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలు వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ లో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆనాడు సోనియా గాంధీ తెలంగాణ ను ఇస్తే 10 ఏండ్ల బీఆర్ఎస్ పార్టీ పాలనలో అప్పుల కుప్పలాగా మార్చారన్నారు. మళ్ళీ మళ్ళీ రాష్ట ప్రజలు ఆలోచించి కాంగ్రెస్ పార్టీ కి పట్టం కట్టారని అలాగే స్థానిక ఎన్నికలో కూడా కాంగ్రెస్ పార్టీ అధ్యర్థులనూ గెలిపించాలని కోరారు..ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకట్ స్వామి నాయకులు చిలక రమేష్, కూరగాయల కొమురయ్య, పాత సత్యలక్ష్మి శ్రీ, నిత్యానందరావు, పులి రాంబాబు, ఇప్పపుల అజయ్, పుల్కం రాజు, గూడూరు మధు, అన్నారం శ్రీనివాస్, వస్తాది కృష్ణ, సాబీర్, పీర్ మహమ్మద్, ముప్పిడి శ్రీధర్,, కొక్కుల రాజు, నాగుల విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన బార్ కార్యవర్గం

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



రెండు నెలలు సెలవుపై అమెరికా వెళ్లి తిరిగి వచ్చి జిల్లా ప్రధాన న్యాయ మూర్తిగా బాధ్యతలు చేపట్టిన పి. నీరజను వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో కార్యవర్గం మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి,రాజన్న ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా వేములవాడ కోర్టుకు సంబంధించిన పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు అధ్యక్షులు సదానందం- తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, నాగుల సంపత్ కుమార్, గుజ్జె మనోహర్, కనికరపు శ్రీనివాస్ గంప మహేష్, కనపర్తి రాజశేఖర్, గుడిపెల్లి మహేష్, లేడీ రిప్రజెంటివ్ జక్కుల పద్మ ఉన్నారు.

మంథని వార్త

# అభివృద్ధిపై పట్టింపు లేని మంత్రి

### మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని ప్రభాతవార్త:

మంత్రి శ్రీధర్ బాబు కు సంపాదన మీద చూపించే శ్రద్ధ అభివృద్ధిపై చూపించడం లేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మంగళవారం మంథని మండలం అడవిసోమన్‌పల్లి మానేరుపై ఉన్న వంతెనను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రిగా దుద్దిళ్ల శ్రీధర్ బాబు రెండేళ్ల ప్రజాపాలనలో ఎంత అభివృద్ధి జరిగిందో అడవిసోమన్‌పల్లి వంతెనను చూస్తేనే అర్థం అవుతోందన్నారు. వంతెనకు ఒకవైపు సగం వరకు సున్నం వేసి మరోవైపు వేయకుండా వదిలేశారని అన్నారు. రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంలో మంత్రి సాధించిన ఘనకీర్తి ఇదేనని ఆయన ఎద్దేవా చేశారు. ఆనాడు పీవీ నర్సింహరావు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో వంతెన నిర్మించారని, ఈనాడు కనీసం వంతెనకు సున్నం వేయించలేని పరిస్థితిలో మంత్రి ఉన్నారని ఆయన విమర్శించారు. ఇప్పటి వరకు 24నెలల్లో 24పైసల పని చేయలేదని చెప్పడానికి అడవిసోమన్‌పల్లి బ్రిడ్జి సాక్ష్యంగా



నిలుస్తుందన్నారు. మంత్రిగా రెండేళ్ల కాలంలో నియోజకవర్గంలో ఒక వంతెన కట్టలేదన్నారు. ఆనాడు పీవీ తర్వాత నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో తాను ఎమ్మెల్యే ఉన్న సమయంలో బ్రిడ్జిలు వంతెనలు ప్రాజెక్టులు నిర్మించామని గుర్తు చేశారు. చెక్ డ్యాంలు నిర్మిస్తే వాటిని వృధా అన్నారని, కానీ ఈనాడు అవి ఎంత అద్భుతంగా కన్పిస్తున్నాయో గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మాజీ జడ్పీ చైర్మన్ వర్షిని, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కన్నాలలో భూమయ్య గెలుపు కోసం భారీ ర్యాలీ

మంథని ప్రభాతవార్త:



గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మంగళవారం మండలంలోని కన్నాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్నా అభ్యర్థి అభ్యర్థి కావటి భూమయ్య గెలుపు కోసం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ లో ముఖ్య అతిథి గా పాల్గొన్న కిసాన్ సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి భూమయ్యను అధిక మెజార్టీ తో గ్రామస్తులు గెలిపించాలని ఆయన కోరారు . గ్రామాభివృద్ధి జరగాలంటే కన్నాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి విజయ సాధించాలని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు సహాయ సహకారాలతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తామని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి భూమయ్య తో పాటు కాంగ్రెస్ నాయకులు తోకల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.


# కాంగ్రెస్ అభ్యర్థులకు మళ్లీ ఓటేస్తే ప్రజలు పూర్తిగా మోసపోతారు

ఫోటోలలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి తీసుకుంటుంది

బీఆర్ఎస్ పార్టీ పనులలో చేసి చూపిస్తుంది

### మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



కాంగ్రెస్ అభ్యర్థులకు మళ్లీ ఓటేస్తే ప్రజలు పూర్తిగా మోసపోతారని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. మంగళవారం గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని కునారం, పందిళ్ళ గ్రామాలలో ప్రచార కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 6 గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇప్పుడు గుణపాఠం చెప్పాలి అంటే బీఆర్ఎస్ అభ్యర్థులు గెలవాల్సిందేనని స్పష్టం చేశారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామన్నా ఇప్పటివరకు రూపాయి కూడా ఇవ్వలేదని, వృద్ధాప్య పెన్షన్ రూ.4000 చేస్తామన్నా అది కూడా అమలు కాలేదని అన్నారు. వికలాంగులకు నెలకు రూ.6000 ఇస్తామన్న హామీ కూడా నిలబడలేదని అన్నారు. కల్యాణ లక్ష్మి కి తులం బంగారం ఇస్తామన్న మాట మాత్రం గాలికొదిలిందన్నారు.గత రెండు సంవత్సరాలకు మహిళలకు రూ.60,000, పెన్షనర్లకు రూ.48,000, వికలాంగులకు రూ.48,000 కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్ల పేర బాకీ పడిదన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులు ఓటు అడగడానికి మీ ఇంటికి వచ్చినప్పుడు నిలదీయాలన్నారు. గత కేసిఆర్ ప్రభుత్వం కాలంలోనే పెన్షన్‌ను రూ.200 నుంచి రూ.2000కి పెంచిన ఘనత బీఆర్ఎస్‌దేనని అన్నారు. గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి తమ ప్రభుత్వంలోనే జరిగిందని తెలిపారు.ప్రజలు వాస్తవాలు గుర్తించి బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మాత్రమే గ్రామాలకు తిరిగి అభివృద్ధి దిశలో నడిపించగలమని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ నూనెటి సంపత్ యాదవ్, మాజీ జడ్పీటీసీ వంగల తిరుపతిరెడ్డి, నాయకులు, కొట్ట రవి, గజ్వేల్ పురుషోత్తం, దేవయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముత్తారంలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండల కేంద్రంలో ఎస్ఐ ఎన్.రవికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రత పరిరక్షణ కోసం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ముత్తారం కాసర్ల గడ్డ నుంచి అడవి శ్రీరాంపూర్ చౌరస్తా వరకు ఈ ఫ్లాగ్ మార్చ్ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఎన్.రవికుమార్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని సూచించారు. అన్ని గ్రామ పంచాయతీలలో ఎలాంటి సంఘటనలకు తావు లేకుండా పటిష్ఠ బందోబస్తు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు హరిప్రసాద్, సహదేవ్ సింగ్, రవీందర్ గౌడ్, ఏఎస్ఐ చంద్రమౌళి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సేవా లోపాలు తలెత్తకుండా వార్డు అధికారులు పర్యవేక్షించాలి

### అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ

గోదావరిఖని ,ప్రభాతవార్త:

పారిశుధ్యం , నీటి సరఫరా , వీధి దీపాల నిర్వహణ తదితర మౌలిక వసతుల నిర్వహణలో సేవా లోపాలు తలెత్తకుండా వార్డు అధికారులు సమర్థవంతంగా పర్యవేక్షణ చేయాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మంగళ వారం వార్డు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి వివిధ మున్సిపల్ సేవల అమలు తీరుపై చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణలో ప్రవేశ పెట్టిన రెండు పూటలా పని చేసే విధానాన్ని , సిబ్బంది హాజరును , చెత్త సేకరణ , డి ఆర్ సి కేంద్రానికి పొడి చెత్త , కంపోస్ట్ యార్డు కు పొడి చెత్త వెళ్ళేలా పర్యవేక్షించాలని అన్నారు . నీటి సరఫరాకు సంబంధించి నిర్ణీత సమయానికి విడుదల చేయడం , లీకేజీ లు వెంటనే అరికట్టడం , కనీసం ప్రతి 15 రోజులకు ఒక సారి ట్యాంకు శుభ్రం చేయడం వంటి పనులు కూడా పర్యవేక్షించాలని అన్నారు . నీటి శుద్ధత కు సంబందించి పరీక్ష నిర్వహించే విధానం పై అమృత్ మిత్రలకు , వార్డు



అధికారులకు అవగాహన కల్పించాలని అన్నారు. నగరంలో అన్ని వీధి దీపాలు వెలిగేలా చూడడంతో పాటు కొత్తగా వేసిన స్తంభాలకు లైట్లు వెలిగించడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు . అలాగే నగర పాలక సంస్థ నిర్వహణకు ప్రధాన వనరు అయిన ఆస్తి పన్ను , నల్లా బిల్లు లు లక్ష్యం ప్రకారం వసూలు చేయాలని అన్నారు. ప్రజల నుండి స్వీకరించిన ఫిర్యాదులను వేగంగా పరిష్కరించడానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. జల శక్తి అభియాన్ కింద ఇంకుడు గుంతల ఫోటోలు ఆన్ లైన్ లో, నల్లా వినియోగదారుల వివరాలు అమృతమ్ యాప్ లో అప్ లోడ్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్, సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు , అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సూపరిం టెండెంట్ పబ్బాల శ్రీనివాస్, డిఇలు, ఏఇలు, వార్డు అధికారులు

# విజయ దినోత్సవం లో పాల్గొన్న మాజీ మంత్రి రాజేశం గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర నిర్మాణ చరిత్రలో అత్యంత ముఖ్యమైన రోజు అయిన విజయ దినోత్సవం సందర్భంగా, భారత రాష్ట్ర సమితి (బి ఆర్ ఎస్) పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ ప్రాంగణంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి రాజేశం గౌడ్ పాల్గొని, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి, రాష్ట్ర సాధనలో కీలకంగా నిలిచిన నాయకత్వానికి గౌరవం తెలుపుతూ సభను ఉద్దేశించి మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ:తెలంగాణ రాష్ట్రం సాధించడం కోసం కొట్లాడి తెలంగాణ ప్రజలు చేసిన త్యాగాలకు, ముఖ్యంగా ప్రజల ఆకాంక్షలను నిజం చేసేందుకు అపార శ్రమ చేసిన మా నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కి అంకితం. తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించిన బీఆర్ఎస్ పాలనను ప్రజలు ఎప్పటికీ మరవరు" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మరియు సిద్దిపేట ఎమ్మెల్యే శ్రీ హరీష్ రావు కూడా పాల్గొని రాష్ట్ర నిర్మాణంలో బీఆర్ఎస్ పాత్రను విశదీకరించారు. ఆయన మాట్లాడుతూ:విజయ దినోత్సవం కేవలం ఒక కార్యక్రమం కాదు.. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక. రాష్ట్ర సాధనకు బీజం పడిన రోజు ఇదే. కేవలం 10 సంవత్సరాల్లో తెలంగాణను దేశంలో అత్యద్భుత రాష్ట్రంగా తీర్చిదిద్దినది బీఆర్ఎస్ పాలనే" అని తెలిపారు.






# నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు

## ఎస్సై ఎం కృష్ణ సాగర్ రెడ్డి

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**

స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా ఈనెల 17వ తేదీన జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల లో నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని గొల్లపల్లి ఎస్సై ఎం కృష్ణసాగర్ రెడ్డి హెచ్చరించారు.మండలంలో ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో నిబంధనలు పకడ్బందీగా అమలు చేస్తున్నామన్నారు. మంగళవారం మండలంలోని రాఘవపట్నం ,గుంజపడుగు, వెనుగుమట్ల, చెందోలి, దమ్మన్నపేట, శ్రీరాములపల్లి గ్రామాలలో ప్రజలకు ఎన్నికల నియమావలి గురించి వివరించారు.ఎన్నికల సమయంలో సోషల్ మీడియాలో కాని ఇతర ఏ మాధ్యమాలలో గాని ఎవరిని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేయవద్దని అలాంటి రెచ్చగొట్టే మెసేజ్ లు పంపిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వాట్సాప్ గ్రూపులో ఇతర సోషల్ మీడియా ప్లాట్ఫారంలో పోలీస్ శాఖ పర్యవేక్షణలో ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని శాంతియుత వాతావరణం లో ఎన్నికలు జరుపుకోవాలని నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. వెంట సిబ్బంది ఉన్నారు

# దేవస్థానం అభివృద్ధి కోసం సహకరించాలి

## జగిత్యాల ఆర్డీవో మధుసూదన్

**ధర్మపురి, ప్రభాతవార్త:**

ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అభివృద్ధి కోసం స్థానికులు సహకరించాలని జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ అన్నారు. లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం అభివృద్ధి కోసం భూ సేకరణ విషయంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మంగళవారం గ్రామసభ నిర్వహించారు. దేవస్థానం అభివృద్ధి కోసం మరో 2.07 గుంటల స్థలాన్ని సేకరించడం జరుగుతుందని,శ్రీ మఠానికి చెందిన స్థలం నుండి ఇట్టి స్థలాన్ని సేకరించడం జరుగుతుందని ఆయన వివరించారు.భక్తుల సహకారంతోనే దేవస్థానం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో



తహసిల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్,దేవస్థానం ఈవో శ్రీనివాస్,ఆలయ పాలక మండలి చైర్మన్ జక్కు రవీందర్, దేవస్థానం సమీపాన గల భూ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన విత్ డ్రాలు.. గుర్తుల కేటాయింపు

**అభ్యర్థుల ఖర్చుల వివరాలుపై నేడు వేదికలో అవగాహన**

**రాపల్లిలో తొమ్మిది వార్డులు ఏకగ్రీవం**

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**

ముగిసిన విత్ డ్రాలు గుర్తుల కేటాయింపుఅభ్యర్థుల ఖర్చుల పై నేడు రైతువేదికలో అవగాహన రాపల్లిలో తొమ్మిది వార్డులు ఏకగ్రీవంగొల్లపల్లి, ప్రభాతవార్త : గ్రామపంచాయతి ఎన్నికలలో భాగంగా మూడవ విడత జరగనున్న ఎన్నికల కు సంబంధించి నామినేషన్లు, స్క్రూటిని, విత్ డ్రా లు మంగళవారం తో ముగిశాయి.అనంతరం ఎన్నికల అధికారులు సర్పంచ్ ,వార్డు సభ్యుల అభ్యర్థులకు గుర్తులు కేటాయించారు. మండలంలో 27 గ్రామపంచాయతీలో 27 సర్పంచులు, 246 వార్డు లు ఉన్నాయి. 27 సర్పంచ్ లకు గాను 99 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.246 వార్డు సభ్యులకు గాను మంగళవారం విత్ డ్రా సమయం ముగిసే వరకు 37 మంది విత్ డ్రా చేసుకోగా 33 వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన 213 వార్డు సభ్యులకు గాను 529 మంది బరిలో ఉన్నారు.రాపల్లిలో 10 వార్డులకు గాను 9 వార్డు లు ఏకగ్రీవం అయ్యాయి, బొంకూర్, వెంగలాపూర్, గోవిందుపల్లి గ్రామాలలో మూడు వార్డులు ,ఇబ్రహీం నగర్,గంగాదేవి పల్లె, వెనుగుమట్ల,లక్ష్మీపూర్ గ్రామాలలో రెండు వార్డు లు, గొల్లపల్లి, ఆత్మకూర్, భీమ్రాజ్ పల్లె,చిల్వకోడూరు, లోత్తునూర్, రాఘవపట్నం, తిరుమలాపూర్ పిడి గ్రామాలలో ఒక్కో వార్డు చొప్పున ఏకగ్రీవ అయ్యాయి.పోటీలో ఉన్న అభ్యర్థులకు ఈ నెల 17 వ తేదీన ఎన్నికలు జరుగనున్నాయి. ఏకగ్రీవంగా ఎంపికైన వారికి ఎన్నికల అధికారులు ధ్రువీకరణ పత్రం అందజేశారు. పోటీలో ఉన్న అభ్యర్థులకు ఖర్చుల గురించి అవగాహన కార్యక్రమం నేడు బుదవారం ఉదయం 10 గంటలకు మండల కేంద్రంలోని రైతు వేదికలో సమావేశం ఏర్పాటు చేశారు.

# ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ గడువు

**రెండు గ్రామాల సర్పంచ్లు ఏకగ్రీవం**

**52 వార్డులకు ఒకటే నామినేషన్**

**పెగడపల్లి, ప్రభాతవార్త:**





మండలంలోని మూడో దశ పంచాయతీ ఎన్నికల్లో భాగం గా మంగళవారం నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగి సింది. నామినేషన్ల ఉపసం హరణ గడువు తర్వాత రెండు గ్రామాల సర్పంచులు ఏకగ్రీవం అయ్యాయి. రాములపల్లి సర్పంచ్ గా అమీర్ శెట్టి లక్ష్మీనారాయణ, రాజారాం పల్లి సర్పంచ్గా ఇస్లావత్ రమేష్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఉపసంహరణ గడువు ముగియడంతో 52 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. 21 గ్రామ సర్పంచ్లకు 91 మంది అభ్యర్థులు, 164 వార్డులకు 480 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు ఎంపీడీవో ప్రేమ్ సాగర్ తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం లోనే పట్టణాల అభివృద్ధి

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:**కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పట్టణాలు అభివృద్ధి చెందుతున్నాయని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ 21వ వార్డులో 15 లక్షలతో సీసీ రోడ్డు అభివృద్ధి పనులకు భూమిపూజ చేసి,4వ వార్డులో చెరువు కట్ట పోచమ్మ ఆలయం దగ్గర 4 లక్షల తో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ అంతకుముందు వార్డు అభివృద్ధి కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ని డి సి సి అధ్యక్షులు గాజంగి నందయ్య స్వగృహం లో ఎమ్మెల్యే ని శాలువా తో సత్కరించారు. మ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల మున్సిపల్ అధికారులు,ప్రజలు ఇంటి నిర్మాణాలు,వాణిజ్య సముదాయాలు నిర్మించే ముందు ముందు తరాల కోసం ఆలోచన చేయాలని,సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణాలు చేపట్టారాదని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని గ్రామాల్లో ఎస్సీ సబ్ ప్లాన్,ఈజీఎస్ నిధులతో అభివృద్ధి పనులు పూర్తి చేయటం జరిగింది అని,నియోజకవర్గం లో 9 గ్రామాలు ఏకగ్రీవం కావడం ఆనందదాయకం అని,ప్రభుత్వానికి మద్దతుగా ఉన్న అందరూ ఎన్నిక అయ్యారని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలి

**జగిత్యాల డిసిసి అధ్యక్షులు నందయ్య**

**పెగడపల్లి, ప్రభాతవార్త:**



కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని జగిత్యాల డిసిసి అధ్యక్షులు నందయ్య పిలుపునిచ్చారు. మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో డిసిసి అధ్యక్షులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఐక్యతతో పనిచేసే గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను బలపరిచి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సోనియా గాంధీ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, నాయకులు తాటిపర్తి శోభారాణి, ఓరు గల శ్రీనివాస్, తాటిపర్తి ప్రభాకర్ రెడ్డి, పూసాల తిరుపతి, ముంజ మధు గౌడ్, గంధ్ర వెంకట్రావు, చాట్ల విజయభాస్కర్, నవీన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నృసింహలయాన్ని దర్శించుకోవడం అదృష్టంగా భావించాలి

## శ్రీ త్రిదండి శ్రీ రామచంద్ర రామానుజుల జీయర్ స్వామి

**ధర్మపురి, ప్రభాతవార్త**



ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తానని భీమవరం పీఠం శ్రీ త్రిదండి శ్రీ రామచంద్ర రామానుజ జీయర్ స్వామి అన్నారు. ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని మంగళవారం ఆయన దర్శించుకున్నారు. మొదటగా ఆలయంలోకి రాగానే అర్చకులు, అధికారులు స్వామీజీకి పూర్ణకుంభ స్వాగతంతో ఆలయంలోకి ఆహ్వానించారు. అనంతరం దేవాలయంలోని అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి శేషవస్త్రం తోపాటు ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్, దేవస్థానం పాలకవర్గం సభ్యులు,అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 'అవినీతిని నిర్మూలిద్దాం దేశాన్ని అభివృద్ధి చేద్దాం"

## జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:1064 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయడం ద్వారా అవినీతికి అడ్డుకట్ట వేయవచ్చని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు.మంగళవారం కలెక్టరేట్ ఛాంబర్ లో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి అవినీతి నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకొని విజిలెన్స్ వారోత్సవాలు పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ



ఉద్యోగులు, అధికారులు తమ విధి నిర్వహణలో జాగ్రత్తగా ఉంటూ బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు. ఉద్యోగస్తులు నిబద్ధతతో పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్.లత, బి. రాజ గౌడ్, ఆర్డీఓ మధు సూదన్, విజిలెన్స్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల వలయం.! మండల కేంద్ర నిలయం

◆ ప్రభుత్వాలు మారిన అభివృద్ధి మారలే!

◆20 ఏళ్లుగా అభివృద్ధికి ఆమడ దూరం?

ప్రభాతవార్త కోనరావుపేట:





రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కేంద్రం జిల్లాలోని అభివృద్ధి నోచుకోని మండలకేంద్రం సమస్యలు తిష్టవేశాయి.20 ఏళ్లుగా అభివృద్ధి నోచుకోకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు ఎన్నికల ముందు నాయకులు అభివృద్ధి చేస్తానని హామీ ఇస్తారు కానీ మర్చిపోతారు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని కొనరావుపేట గ్రామము వెనుకబడి అభివృద్ధి నోచుకోలేదు మండల కేంద్రంలో గత కొన్న ఏళ్లగా అభివృద్ధి నోచుకోని సమస్యలు ప్రధాన రోడ్డు విస్తరణ సెంటర్ లైటింగ్ గోదాం రోడ్డు వంతెన నిర్మాణాలు, పారిశుధ్య సమస్యతో బస్టాండ్ నుండి గాంధీ వరకు ప్రధాన రోడ్డు పాడైపోయి శితలావస్తులో చేరుకుని వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారుసంబంధిత అధికారులు సమస్యలను ఎప్పుడు పరిష్కరిస్తారో ఎప్పుడు తమ ఇబ్బందులు తొలగుతాయోనని ప్రజలు ఎదురు చూస్తున్నారు. కో నరావుపేట గ్రామంలో సుమారు 5500 జనాభా ఓటర్లు3362 వున్నారు అమలుకాని రోడ్లవిస్తరణ కోనరావుపేట బస్టాండ్ నుంచి గోదాం వరకు రోడ్డును 50 ఫీట్లుగా మార్చాలని గత పంచాయతీ పాలకులు తీర్మానించారు. కానీ ఇప్పటి వరకు కాలేదు.బస్టాండ్ నుంచి పశువుల ఆస్పత్రి వరకు 40 ఫీట్లరోడ్డును చేయాలని కొన్నేళ్ల క్రితమే నిర్ణయించారు.అంకంపేట చౌరస్తా నుంచి నిమ్మపల్లి రోడ్డును 30 ఫీట్లుగా, బస్టాండ్ నుంచి వయా పాత బ్యాంక్ నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు 40 ఫీట్లుగా మార్చాలని గతంలోనే తీర్మానించినా పనులు జరగడం లేదు. గత కొన్నేళ్లుగా కోనరావుపేటలో ప్రధాన రహదారిపై రెండు వరసల రోడ్ సెంట్రల్ లైటింగ్ రోడ్డు వెడల్పు అమలుకు నోచుకోవడంలేదు. మండలకేంద్రంలో గురువారం జరిగే వారసంత లో ఎలాంటి వసతులు లేవు.గిరిజన ఆశ్రమ పాఠశాలకు, ఐకేపీ భవనానికి ఇప్పటికీ సరైన రోడ్డు లేదు.కోనరావుపేట గ్రామం లోపలికి బస్సు రాకపోవ డంతో వృద్ధులు, వికలాంగులు ఇబ్బందులు పడు తున్నారు ఈ మండల కేంద్రం నుంచి ఎగ్లాస్పూర్ గ్రామానికి వెళ్లే రహదారి రోడ్డు శిథిలావస్థలో చేరుకోవడంతో ఎగ్లాస్పూర్ గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు గత ప్రభుత్వం నేటి ప్రభుత్వం ఎన్నికల ముందు మండల కేంద్రాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు కానీ ఇప్పటివరకు పనులు చేయడం మరిచిపోయారు.

### అభివృద్ధిలో వెనుకబడిన మండల కేంద్రం..

### ప్రారంభించినా పూర్తికానిపనులు

కోనరావుపేటమండలకేంద్రంలో బైపాస్ రోడ్ లో వంతెన నిర్మాణం కోసం రూ.35 లక్షలతో కొన్నేళ్ల క్రితం అప్పటి ఎమ్మెల్యే రమేశ్ బాబు పను లు ప్రారంభించినా పనులు కావడంలేదు.ఆరోగ్యకేంద్రం పక్కన రూ.45 లక్షలతో ఆడిటో రియం పనులు మొదలుపెట్టి ఏళ్లు గడుస్తున్నా ఇప్పటివరకు పనులుపూర్తికాలేదు.బస్టాండ్ వద్ద నిర్మించిన వంతెనకు ఇరుపక్కల సైడ్బర్ పోయలేదు.పరిష్కారం కానిసమస్యలెన్నోవున్నాయిగిరిజన ఆశ్రమ పాఠశాలకు, ఐకేపీ భవనానికి ఇప్పటికీ సరైన రోడ్డు లేదు.కోనరావుపేటలో ప్రధాన రహదారి మట్టితో నిండిపోతుంది. వాహ నాల రాకపోకలతో దుకాణంలోకి మొత్తం దుమ్ము, ధూళి చేరు తోంది. వర్షాకాలంలో బురదమయంగా మారి, మిగతా సమయాల్లో దుమ్ముతో నిండి పోతుంది. ఏడాది పొడవునా ఇబ్బందులు పడుతున్నాం. పాలకులు రహదారి పనులు పూర్తి చేయిస్తే ఇబ్బందులుతొలగుతాయి ఇకనైనా ప్రభుత్వం నూతనగా ఎన్నుకోబడే పాలకవర్గం కోనరావుపేట మండల కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు

# సోనియా గాంధీ కృషితోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది

-రాష్ట్రమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి, ప్రభాతవార్త:



కాంగ్రెస్ నాయకురాలు సోనియాగాంధీ కృషితోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం సోనియా గాంధీ జన్మదిన వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ దేశం కోసం త్యాగాలు చేసిన కుటుంబానికి చెందిన సోనియా గాంధీ ఎంతో నిబద్ధత కలిగిన నాయకురాలని అన్నారు. గతంలో దేశ ప్రధానిగా అయ్యే అవకాశం ఉన్నప్పటికీ, మన్మోహన్ సింగ్‌ను ప్రధానిగా ఎన్నుకోవడంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గడువులోగా సిఎంఆర్ రైస్ సరఫరా పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



రబీ సీజన్‌కి సంబంధించి సిఎంఆర్ రైస్ సరఫరాలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి సిఎంఆర్ రైస్ డెలివరీపై సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్ల సంఘాలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రబీ సీజన్‌కు సంబంధించి సిఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేసి సకాలంలో అందించాలని, సీఎంఆర్ సరఫరాలో నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలని, గడువులోగా పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలోని రైస్ మిల్లులలో ఎఫ్ సి ఐ నిబంధనల ప్రకారం రా రైస్, పాలిష్ రైస్ నాణ్యత లోపం వంటి సమస్యలు పరిష్కరించి ఎటువంటి సమస్యలు లేకుండా త్వరితగతిన సి.ఎం.ఆర్. ను గడువు లోగా పూర్తి చేయుటకు ఎఫ్.సి. ఐ అధికారులకు సూచించారు. రైస్ మిల్లర్లకు సంబంధించి రోజువారీగా రిజిస్టర్ నమోదు చేయాలని, గన్ని సంచుల కోతలు, నెంబర్స్ నమోదు ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, మేనేజర్ శ్రీకాంత్, ఎఫ్‌సిఐ డివిజనల్ మేనేజర్ రవి ప్రకాష్, మేనేజర్ ఎఫ్‌సిఐ క్వాలిటీ కంట్రోల్, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థులకు చలి మంటల సెగ

■ప్రచారానికి వెంటాడుతున్న చలిపులి

■పడిపోతున్న కనిష్ట ఉష్ణోగ్రతలు

■చలి మంచు గుప్పిట్లో పల్లెలు

మల్యాల, ప్రభాతవార్త



పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థుల ప్రచారం గరం గరంగా సాగుతున్న తరుణంలో ,,,, మరోవైపు ప్రచారానికి చలి పులి వెంటాడుతుంది, గత మూడు రోజుల నుండి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 34 డిగ్రీలకు పడిపోవడంతో ఉదయం మంచి పొగతో, రాత్రి వేళల్లో చలి తీవ్రత మరింత పెరిగింది, పగలు కూడా చలితో ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు, ముందే శీతకాలం ఆపై సాయంకాలం భానుడు ముందే తిరిగి వెళ్లడం చలి కుమ్మరిస్తుంది, దీంతో పల్లెలన్నీ చలిగుప్పట్లోకి వెళ్లిపోయాయి, పంచాయతీ ఎన్నికల అభ్యర్థులు వ్యవసాయదారులు బయటకు వెళ్ళకముందే వెళ్లి ప్రచారం చేయడానికి చలి అడ్డంకిగా మారింది, ఎట్లాగైనా ఓటర్లను కలవాలని తమ వెంబడి అనుచరులు లేకుండానే అభ్యర్థులు ఒంటరిగా ఓటర్లను కలిసేందుకు నానా తంటాలు పడుతున్నారు, సాయంకాలం 5 దాటితే చాలు మంచు గడ్డ లాంటి చలి తీవ్రత పెరగడం వల్ల ప్రజలు తమ పనుల వృక్తికి వెళ్లడానికి జంకుతున్నారు, ఎన్నడూ లేని విధంగా ఈసారి పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థులు ఎంతో ఉత్సాహంతో పోటీలో ఉండగా చలి పులి పంజా విసరడంతో చలి అడ్డంకి వల్లన్నికల ప్రచారానికి తగినంత సమయం సరిపోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, అంతేకాకుండా ఎన్నికల రోజు కూడా చలి తీవ్రత ఇలాగే కొనసాగితే, పోలింగ్ శాతం పై ప్రభావం పడవచ్చని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, జగిత్యాల జిల్లాలో కూడా ఉష్ణోగ్రతలు పడిపోయి చలి తీవ్రత మరింత పెరిగింది, రాబోయే మూడు రోజుల్లో కూడా ఉష్ణోగ్రతలు తగ్గి చలి మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని వాతావరణం శాఖ అధికారులు అంచనా వేశారు,

# రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులు

-కరాటే, కుంగ్ ఫూ పోటీల్లో ఋషివాణి విధ్యార్థుల ప్రతిభ

-20 గోల్డ్, 3 సిల్వర్ మెడల్స్ కైవసం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

రాష్ట్రస్థాయి కుంగ్ ఫూ, కరాటే పోటీల్లో ఋషివాణి విధ్యానికేతన్ విద్యార్థులు సత్తా చాటారని పాఠశాల కస్పాండెంట్ ఎర్రవెల్లి స్వామిదాసు తెలిపారు. కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలోని పృసివాని విద్యా నికేతన్ విద్యార్థులు బంగారుకోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలోని ఋషివాణి విద్యానికేతన్ విద్యార్థులు బంగారు, సిల్వర్ పతకాలను సాధిం చారు సిల్వర్ పథకాలను సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. వేములవాడ పట్టణంలో ఫస్ట్ లెవెల్ కుంగ్ ఫూ, కరాటే ఛాంపి యన్షిప్ ను వీర కుంగ్ ఫూ నిర్వహించిన టోర్నమెంటులో సన్రైజ్ తైక్వాండో ఆధ్వర్యంలో తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారని అన్నారు. రాష్ట్రం నుండి వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన విధ్యార్థులతో కుమిటి విభాగంలో తమ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి 20 బంగారు, 3 సిల్వరు పతకాలు సాధించారని అన్నారు. పతకాలు సాధించిన విద్యార్థులను తైక్వాండో కోచ్ ఎం. శ్రీనివాస్ తో పాటు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

